1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 12 మే 2023

15న మానవహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల మున్సిపాలిటీ లో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న పట్టణ కేంద్రం అంగడి బజార్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జరిగే మానవహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో గురువారం అఖిలపక్ష జేఏసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అత్యధికంగా పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని ప్రజలు,అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో గత ఐదు నెలలుగా వివిధ రూపాలలో కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ మున్సిపల్ కౌన్సిలర్లు, అధికార యంత్రాంగం తగ్గించడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా పట్టణ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ మానవహారంతోనైనా ప్రభుత్వం,అధికారులు దిగివచ్చి ఇంటి పన్నులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ మానవహారం కార్యక్రమానికి పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీకో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య, ఎంఎస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్లిగారి యాదయ్య, మాజీ సర్పంచ్ అవుశర్ల యాదయ్య, మంచాల చిరంజీవులు, బద్దీపడగ నర్సింహా రెడ్డి, పుట్ట రాజు, కొంగరి వెంకట మావో, బండి సుదర్శన్, ఆముదాల రంజిత్ రెడ్డి, బండకింది అరుణ్ కుమార్, మంచాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన ఉధృతం

- జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సీపీఐ(ఎం) మద్దతు
- ఎంపీడీవోలకు వినతిపత్రాల అందజేత





నవ తెలంగాణ మెదక్ టౌన్

రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బసవరాజ్ అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎండనకా... వాననకా కలెక్టరేట్ దగ్గర సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వారిని భయభ్రాంతులకు గురిచేస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి, ఆర్థిక వనరుల సమీకరణకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సీపీఎం మద్దతు ఎప్పుడూ ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికైనా వారి డిమాండ్లను నెరవేర్చాలని అలాగే సమ్మె చేస్తున్న సంఘం నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గీత, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-టేక్మాల్

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజేషన్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు సంతోష్ కోరారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో భారతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సంతోష్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత కొంత కాలంగా సమ్మె చేస్తున్నా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మె వలన గ్రామీణ స్థాయిలో పరిపాలన , అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు వలన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో సమ్మె చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. వారితో చర్చలు జరపకుండా బెదిరించడం, చీల్చే కుట్రలు చేయడం సరైంది కాదన్నారు. పంచాయతీ కార్యదర్శుల పనులను ఇతరులకు అప్పగించడం సరైనది కాదన్నారు. కావున సమ్మెలో ఉన్న సంఘాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

సమ్మెకు మద్దతు తెలిపిన హైకోర్టు అడ్వకేట్ శరత్

నవ తెలంగాణ కొండపాక

జూనియర్ మరియు ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ చేయాలని సిద్దిపేట కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది. గురువారం రోజు రంగోలి వేసి నిరసన తెలియచేశారు పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు హైకోర్టు అడ్వకేట్ శరత్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులది న్యాయమైన డిమాండ్ అని, నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా వెంటనే వారిని రెగ్యులర్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. జీవో వచ్చే వరకు గ్రామపంచాయతీలకు వెళ్లేది లేదని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.



రైతులు అధైర్యపడొద్దు

- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- చేగుంట మండలంలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన
- ధాన్యం కొనుగోలు కేంద్రం, నర్సరీ ప్లాంటేషన్, కంటి వెలుగు పరిశీలన

నవతెలంగాణ-చేగుంట

మెదక్ జిల్లాలో 38 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. చేగుంట మండలంలో గురువారం కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. వడియారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, చేగుంట ఉమ్మడి మండలం పోతాన్ పల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని, నర్సరీ ప్లాంటేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తున్నదని, గ్రామాల చక్కగా వినియోగించుకుంటున్నారని సూచించారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచించారు. జిల్లాలో 469 గ్రామ పంచాయతీలు, 75 మునిసిపల్ వార్డులకుగాను ఇప్పటి వరకు 395 జీపిలు, 70 వార్డులలో కంటి వెలుగు శిబిరాలు నిర్వహించి 3,95,977 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. 42,498 మందికి రీడింగ్ అద్దాలు, 33,897 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందజేశామని అన్నారు. ప్రస్తుతం 26 జీపిలు, 3 వార్డులలో శిబిరాలు కొనసాగుతున్నాయని, ఈ శిబిరాలు జూన్ 15 వరకు కొనసాగుతాయని అన్నారు. ఇంటింటికి ఆరు రకాల మొక్కల పంపిణీకి పెంచుతున్న పండ్లు, పూల మొక్కలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ కు టేకోమా, కానుగ వంటి మొక్కలు పెంచాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శధికారి డా. చందు నాయక్, మండల ప్రత్యేకాధికారి జయరాజ్, తహశీల్దార్ లు లక్ష్మణ్ బాబు , ఎంపిడిఓ ఆనంద్ మేరీ, సర్పంచ్,సంతోష సిద్దిరెడ్డి , డాక్టర్ అనిల్ కుమార్ ,సీఈఓ సందీప్, వడియారం ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేష్, వార్డు సభ్యులు నరేష్ గౌడ్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.





కంటి వెలుగు శిబిరాలకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-వెల్దుర్తి: జిల్లావ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు గత జనవరి 19 నుంచి నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాల పట్ల ప్రజలకు అవగాహన ఉండడం వల్ల స్వచ్ఛందంగా శిబిరాలకు తరలివస్తు నేత్ర పరీక్షలు చేసుకుంటున్నారన్నారు. గురువారం మాసాయిపేట మండలం పోతిన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని, నర్సరీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీరంలో అత్యంత సున్నితమైనవి కండ్లు అని తెలిపారు. చూపు మందగిస్తున్న వారు ఆలస్యం చేయకుండా శిబిరంలో ఉచితంగా నిర్వహిస్తున్న నేత్ర పరీక్షలు చేసుకొని సరైన కండ్ల జోడు వాడాలన్నారు. అక్కడున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు రెండవ టేబుల్ వద్ద కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరు రికార్డులను కంటి అద్దాలు మందుల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. అనంతరం నర్సరీని పరిశీలించి ఇంటింటికి ఆరు రకాల మొక్కల పంపిణీకి పెంచుతున్న పండ్లు, పూల మొక్కలను పరిశీలించారు. అవెన్యూ ప్లాంటేషన్ కు టేక్మా కానుగ వంటి మొక్కలు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆరోగ్య శాఖ అధికారి చందు నాయక్, మండల ప్రత్యేక అధికారి జయరాజ్ , తహశీల్దార్ మాలతి, ఎంపీడీవో సర్పంచ్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట

అన్నింటా ఆదర్శంగా నిలుస్తున్న సిద్దిపేట మరోసారి జాతీయ స్థాయిలో అవార్డు ఎంపికకు 5 స్టార్ కేటగిరీ సాధించింది. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం జిల్లాలో మంత్రి హరీశ్‌రావు చొరవ, కృషి అద్భుతమైన ప్రగతి సాధించింది. అందుకు నిదర్శనం ఈ జాతీయ స్థాయి గుర్తింపు. సిద్దిపేట పేరు లేనిది అవార్డు ఉండదనే మాటకు మరోసారి దేశంలో గుర్తింపు, రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. పల్లె ప్రగతిలో ఇంటింటికి చెత్త సేకరణ, డంప్ యార్డ్ ల నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ , ఇంకుడు గుంతలు ఇలా ఎన్నో అంశాల్లో సిద్దిపేట పల్లెలు ఆదర్శంగా నిలిచాయి. ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం ఉండటమే దీనికి సార్థకత. 2023 స్వచ్ సర్వేక్షన్‌లో భాగంగా నేడు సిద్దిపేట జిల్లా పలు విభాగాల్లో ఆదర్శంగా నిలిచి, జిల్లాలోని 499 పల్లెలు వంద శాతం స్వచ్ఛత అని జాతీయ స్థాయిలో చాటి చెప్పింది. పలు కార్యక్రమాల్లో పల్లెలు సమర్థవంతంగా నిర్వహణ ఉంది అని, 500 మార్కులకు గాను, 300 మార్కులతో 5 స్టార్ కేటగిరి సాధించింది. రాష్ట్రంలో 5 జిల్లాలు 5 స్టార్ కేటగిరీలో ఎంపిక కాగా అందులో సిద్దిపేట జిల్లా ఒకటి కావడం గర్వకారణం. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తు అవార్డు వచ్చేల జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించనున్నారు.

స్వచ్ఛతో జాతీయ స్థాయిలో సిద్దిపేట జిల్లా పల్లెలు

- స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 గ్రామీణంలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానం
- ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగాన్ని అభినందించిన మంత్రి హరీశ్‌రావు



అభినందనలు తెలిపిన మంత్రి

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 ర్యాంకుల్లో భాగంగా మొదటి త్రైమాసిక ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ మేరకు జిల్లాలోని అన్నీ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి అధికార యంత్రగాన్ని, సిబ్బందిని మంత్రి హరీశ్‌రావు అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు. రా పల్లె ప్రగతితోనే ఇది సాధ్యమైందని మంత్రి పేర్కొన్నారు. కాగా జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రగతి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయడం ద్వారానే గ్రామాలు సంపూర్ణ స్వచ్ఛ పంచాయతీలుగా రూపుదిద్దుకోవడం జరుగుతున్నదన్నారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల, అధికారుల పనితీరు చొరవతోనే సాధ్యం అయిందన్నారు. మొదటి త్రైమాసిక ఫలితాల్లో దేశవ్యాప్తంగా ఆన్ లైన్‌లో నమోదైన వివరాల ప్రకారం మన జిల్లా దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో నిలిచింది. గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అభినందనలు తెలిపారు.

బీజేపీలో ఆశావహులు అరడజన్‌పైనే

- నియోజకవర్గాల్లో లీడర్‌కో గ్రూపు
- ఎవరికి వారే యమునా తీరే అన్న ధోరణీ
- ఫ్లెక్సీలు, వాటర్‌బాటిల్స్ రూపంలో ప్రాపగండ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీజేపీలో ఒక్కో నియోజకవర్గంలో అరడజన్‌కు పైనే ఆశావహులున్నారు. వారంతా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉన్నారు. టికెట్ తమకు వస్తుందంటూ ప్రచారం చేసుకుంటున్నారు. నచ్చిన నాయకులకు జేజేలు కొట్టడం, వ్యక్తిగత ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడంతోనే సరిపోతోంది. జనబలం పెంచుకోవడం కంటే జెండాల బలం ప్రదర్శించడానికే ప్రాధాన్యత ఇస్తున్నారనే చర్చ ఆ పార్టీ శ్రేణుల్లోనే వ్యక్తమవుతోంది. పార్టీ పెద్దలు మాత్రం గెలిచే వాళ్లకే టికెట్లు అని తేల్చి చెబుతుంది. ఆశావహుల్లో గెలుపు గుర్రాలు లేనందునే కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలకు గాలమేస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ బలం, బలహీనతలపై ఆ పార్టీ దృష్టి సారించింది. ఆయా నియోజకవర్గాల వారిగా గెలుపు గుర్రాలెవరనే పరిశీలన చేస్తుంది. అవసరమైతే కాంగ్రెస్ నాయకుల్ని చేర్చుకునేందుకు ప్రయత్నించాలని సూచిస్తుంది. కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే కాంగ్రెస్ లీడర్లకు గాలమేస్తున్నారు. పార్టీలో వలసొచ్చిన నాయకులు, మొదటి నుంచి పని చేస్తున్న నాయకులు టికెట్ ఆశిస్తున్నారు. వీరి మధ్య సయోధ్య లేకపోవడంతో ఎవరికి వారే తమ ప్రచారం కోసం ఫ్లెక్సీలు, ఇతర ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఐదారుగురు నాయకులు ప్రత్యేకంగా గ్రూపులుగా పనిచేస్తున్నారు. పార్టీని పెంపొందించేందుకు కాకుండా నాయకులు తమ ప్రాపగండ కోసం పనిచేస్తున్నారంటూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు.

గ్రూపులుగా పనిచేసే ఆశావాహులు అధికమే

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీజేపీలో ఆశావాహుల సంఖ్య పెరుగుతోంది. పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న నాయకులు పెరగడం తప్ప వారు పార్టీని పెంచుతున్నదిలేదనే చర్చ ఆ పార్టీలో వినిపిస్తుంది. పటాన్‌చెరు నియోజకవర్గంలో పోటీకి ఆసక్తి చూపుతున్న నాయకుల జాబితా పెరుగిపోతుంది. పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, అంజిరెడ్డి, ఎడ్ల రమేష్, శ్రీకాంత్ గౌడ్ టికెట్ రేసులో ఉన్నారు. వీరితో పాటు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందర్‌రావు కూడా పటాన్‌చెరుపై కన్నేశారు. దుబ్బాకలో ఎదురుగాలి వీస్తున్నందున పటాన్‌చెర్వులో పోటీ చేయాలని ఆయన లోపాయికారిగా ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. నందీశ్వర్‌గౌడ్ మీడియాకిచ్చే ఇంటర్వ్యుల్లో తానే ఎమ్మెల్యేగా గెలుస్తున్నానంటూ ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, గత ఎన్నికల్లో పోటీ చేసిన దేశ్‌పాండే, శివరాజ్‌పాటిల్, కులబ్‌గూర్ దయాకర్‌రెడ్డి, వేణుమాధవ్, ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎం. విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ రాజుగౌడ్ ఇలా ఎనిమిది మది నాయకులు గ్రూపులుగా పనిచేస్తు టికెట్ ఆశిస్తున్నారు. ఇక జహీరాబాద్‌లో టికెట్ ఆశించిన గోపికి పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డికి పలుమార్లు కొట్లాటలు జరిగినందున గోపిని నుంచి సస్పెండ్ చేశారు. దీంతో దామోదర్ రాంచందర్‌ను పార్టీలోకి చేర్చుకున్నారు. ఆయనతో పాటు సుధీర్‌కుమార్ టికెట్ ఆశిస్తున్నారు. ఆందోల్‌లో మాజీ మంత్రి బాబుమోహన్, మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య పోటీ పడుతున్నారు. రెండు గ్రూపులుగా పనిచేస్తూ తరచూ విమర్శలు చేసుకుంటున్నారు. నారాయణఖేడ్‌లో సంగప్ప, మాజీ ఎమ్మెల్యే ఎం.విజయపాల్‌రెడ్డి, డాక్టర్ రవికుమార్ టికెట్ కోసం గ్రూపులుగా పనిచేస్తున్నారు. ఇక సిద్దిపేట జిల్లాలో పార్టీ పరంగా పెద్ద ప్రభావం లేకపోయినా సిద్దిపేట నియోజకవర్గంలో గ్రూపులుగా ఉన్నారు. జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, విద్యాసాగర్, చక్రధర్‌గౌడ్ మరో నాయకులు పోటీ పడుతున్నారు. గజ్వేల్ నుంచి టీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ఈటెల రాజేందర్ పేరు వినిపిస్తున్నా ఆయన పోటీ చేస్తారన్న గ్యారంటీ లేదు. సీఎం నియోజకవర్గంలో పెద్దగా పట్టులేకపోయినా పోటీ కోసం నాలగామ శ్రీనివాస్, ఎల్లు రాంరెడ్డి, డి. గురువారెడ్డి, రామ్మోహన్, అంజనేయులుయాదవ్, వెంకటరమణ ఇలా అరడజన్‌కుపైనే నాయకులు పోటీ చేస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ఇక దుబ్బాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావుతో పాటు బాలేష్‌గౌడ్ టికెట్ రేసులో ఉన్నారు. మెదక్ నియోజకవర్గంలో జిల్లా అధ్యక్షులు నర్సాపూర్‌లో మురళీధర్‌రావు, సింగాయిపల్లి గోపి, మల్లేశ్‌గౌడ్, రఘువీరారెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. ఇలా అన్ని నియోకజవర్గాల్లోనూ టికెట్ ఆశించే నాయకులున్నప్పటికీ వారిలో ఐక్యత లేదు. పార్టీ కోసం కలిసి కార్యక్రమాలు చేస్తున్నదీ లేదు. ఎవరికి వారే తమ ప్రచారం కోసం ఫ్లెక్సీలు, వాటర్‌బాటిల్స్ రూపంలో ప్రాపగండను పెంచుకుంటున్నారనే చర్చ ఉంది.

నత్త నడకన ధాన్యం కొనుగోళ్లు

- రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచె వేసి రైతుల ధర్నా



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో నెల్లూరు గ్రామ పంచాయితీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో దాన్యం కొనుగోలు నత్తనడకన కొనసాగుతున్నందున రైతులు గురువారం ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం చక చక కొనుగోలు చేయడం లేదని వర్షాలు పడి నష్టం జరుగుతుంటే నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ తూప్రాన్ వెల్దుర్తి రహదారిపై బైఠాయించారు. రోడ్డుకు అడ్డంగా ముళ్లకంచే వేసి ధర్నా చేపట్టారు. వెంటనే తమ ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆవుల రాజిరెడ్డి సంఘీభావం తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు ఇప్పటికే వడగండ్ల వానతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఉన్న కాస్త ధాన్యం కొనుగోలు చేయకపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతులు పండించిన ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి పంట నష్టపరిహారం రైతులకు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు సొసైటీ చైర్మన్ అనంత రెడ్డికి ఫోన్లో సమాచారం అందించడంతో లారీలు సమకూరుస్తామని త్వరలోనే ధాన్యం పూర్తిగా చక చక తరలించే విధంగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహేష్ రెడ్డి తో పాటు రైతులు మరికొంతమంది ఉన్నారు

నయా నిజాం పాలనను బద్దలు కొట్టడానికే నిరుద్యోగ మార్చ్

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్



నవతెలంగాణ-సంగారెడ్డి: నయా నిజాం పాలనను బద్దలు కొట్టడానికే నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. గురువారం సంగారెడ్డిలో ఉమ్మడి మెదక్ జిల్లా బిజెపి ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ ఐబి నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ వలస పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి మిలీనియం మార్చ్ ఏ విధంగా అయితే ఉపయోగపడ్డదో నేడు తెలంగాణలోని నయా నిజాం పాలనకు వ్యతిరేకంగా ఈ గడీలను బద్దలు కొట్టడానికి నిరుద్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. 30 లక్షల నిరుద్యోగుల భవిష్యత్తు నాశనం చేసింది కేసీఆర్ కుటుంబం అని మండిపడ్డారు. రెండు రోజులు నిరుద్యోగ మార్చ్, ధర్నాలు రాసారోకాలు చేసి వదిలేస్తాయని అనుకుంటున్నారు భారతీయ జనతా పార్టీ వదిలే ప్రసక్తే లేదని ఖబర్దార్ కేసీఆర్ అని హెచ్చరించారు. టీఎస్ పిఎస్సీ జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. లీకేజ్ కు కారణమైన, 30 లక్షల యువత భవిష్యత్తు నాశనం చేసిన కేటీఆర్ ను బర్తరఫ్ చేయాలని నష్టపోయిన ఒక్కొక్క విద్యార్థికి లక్ష రూపాయలు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐదు నెలల తర్వాత వచ్చేది మీ , మనా ప్రభుత్వం, వచ్చేది యువకుల ప్రభుత్వం , వచ్చేది పేదల ప్రభుత్వం విషయాన్ని గుర్తించుకోండి. రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ లో బిజెపి ఏర్పడంగానే బిస్వాస్ కమిటీ నివేదిక ఏదైతే చెప్పిందో రెండు లక్షల ఉద్యోగాల ప్రక్రియను వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. తెలంగాణలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు సుఖశాంతులతో లేరని అన్నారు.317 జీవోతో ఉద్యోగుల ఉసురు పోసుకున్నాడని చెట్టుకొకడు పుట్టుకొకడు చేసిన కేసీఆర్ కు మళ్లీ ఎందుకు అవకాశం ఇవ్వాలని ఉద్యోగుల ఆలోచిస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయకుండా ఉన్నాడని అన్నారు. అకాల వర్షం తో పంట నష్టపోతే ఈ 8 సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆదుకున్న పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ సెంటిమెంటుతో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీని నుంచి బీ ఆర్ఎస్ ఏర్పాటుచేసి తెలంగాణ నుండి పారిపోయిన పిరికిపంద కెసిఆర్ అని అన్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వర్ రావు దేశ్పాండే, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, విజయశాంతి, పటాన్చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే బాబు మోహన్, నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, నెమలికొండ వేణుమాధవ్, శివరాజ్ పాటిల్, డాక్టర్ రాజు గౌడ్, సంగప్ప, గోదావరి అంజిరెడ్డి, హైకోర్టు అడ్వకేట్ దయాకర్ రెడ్డి, కొండాపురం జగన్, పోచారం రాములు, రవిశంకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి యావజ్జీవ ఖైదు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మూడు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేసిన కేసులో వాదోపవాదాలు విన్న మెదక్ జిల్లా ప్రదాన న్యాయమూర్తి లక్ష్మి శారధ ముద్దాయికి యావజ్జీ కారాగార శిక్షతో పాటు యాభైవేల జరిమాన విధించినట్టు మనోహరాబాద్ ఎస్ఐ సందీప్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పారిశ్రామిక ప్రాంతమైన కాళ్ళాకల్‌లో 2017లో గ్రామంలో నివాసముండే తిరుపతి రమణయ్య మూడు సంవత్సరాల బాలికపై అత్యాచారం చేశాడు, కాగా అప్పటి తూప్రాన్ సీఐ లింగేశ్వర్ ఆధ్వర్యంలో తిరుపతి రమణయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని తెలిపారు. కేసులో చార్జిషీటు దాఖలు చేసినట్టు తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభు దాన్యం వాదోపవాదాలు విన్న జిల్లా ప్రదాన న్యాయమూర్తి శ్రీమతి లక్ష్మి శారధ తిరుపతి రమణయ్యకు యావజ్జీవ కారాగార శిక్షను విధించడంతో పాటు యాభైవేల రూపాయల జరిమానాను విదిస్తూ తీర్పు ఇచ్చినట్టు తెలిపారు. ఈ కేసులో ముద్దాయికి శిక్షపడడంలో కృషి చేసిన కోర్టు కానిస్టేబల్ మహిపాల్‌రెడ్డి, రవీందర్‌లను తూప్రాన్ సీఐ శ్రీదర్ అభినంధించారు.

చెరువులో పడి సబ్ రిజిస్ట్రార్ తండ్రి మృతి

నవతెలంగాణ-చేర్యాల

చెరువులో పడి సబ్ రిజిస్ట్రార్ తండ్రి మృతి చెందిన సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై భాస్కర్ రెడ్డి, మృతుని కుమారుడు సబ్ రిజిస్ట్రార్ అంకం కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం... అంకం పుల్లయ్య (82) కర్ర సహాయంతో వాకింగ్ చేసుకుంటూ పెద్ద చెరువు కట్టపైకి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో జారి చెరువులో పడగా అక్కడే ఉన్న పాక చందు గమనించి చెరువులో నుండి బయటకు తీసి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆసుపత్రికి తరలించే లోపు ఆయన మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ - దౌల్తాబాద్



మండల పరిధిలోని శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన జక్కుల కన్నయ్య గతంలో తన మొబైల్ ఫోన్ పోగొట్టుకొని ఫిర్యాదు చేసాడు. మొబైల్ ఫోన్ ఐఎమ్ఈఐ సంఖ్య ఆధారంగా సీఈఐఆర్ ద్వారా గుర్తించి దొరికిన వారి నుండి స్వాధీనం చేసుకొని బాధితునికి ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నచో సీఈఐఆర్ యాప్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు ఫోన్ అమ్మిన కొనవద్దని సూచించారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 12 మే 2023



పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మొహమ్మద్ తన్వీర్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ కల్యాణ మండపాల్లో గురువారం జరిగిన వివాహాది శుభకార్యాల్లో రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ పాల్గొని.. వధూవరులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్‌లో అంగరంగ వైభవంగా జరిగిన డ్రాగన్ నరసింహారెడ్డి కుమారుడి వివాహానికి, పటేల్ గార్డెన్స్‌లో జరిగిన జహీరాబాద్ సీడీసీ డైరెక్టర్ నర్సిములు కువార్తె స్వాతి, విష్ణువర్ధన్ వివాహ వేడుకలో, బిడంపేట్‌లలో జరిగిన వివాహాది శుభకార్యాలకు హాజరై వధూవరు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్ , మొగుడంపల్లి జడ్పిటిసి అరుణ మోహన్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్, నియోజకవర్గ యువ నాయకులు బీజీ సందీప్, బాలరెడ్డి, శ్రీకాంత్,గోవర్ధన్, నవీద్,రామ్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెండ్లిళ్లకు ఎమ్మెల్యే జిఎంఆర్ సాయం

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో రెండు పేదింటి పెండ్లిళ్లకు పటాన్చెరువు నియోజకవర్గ శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. కాజీపల్లికి చెందిన చెందిన శ్యాగ వీరసామి, చిరుమని రామాంజనేయులు కుటుం బాలకు సంబంధించి ఆడపడుచుల పెండ్లిళ్లకు ఒక్కో కుటుంబానికి రూ.15,000 చొప్పున మొత్తం రెండు కుటుంబాల వివాహాలకు కలిపి 30,000 ఆర్థిక సాయం అందించారు. సాయం అందించినందుకు సంబంధిత కుటుంబీకులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రమాదంలో గాయపడి.. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి

నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 9న జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో గాయపడిన ఇద్దరు వ్యక్తులు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. జోగిపేట ఎస్సై సామ్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9న అన్నాసాగర్ దర్గా వద్ద టాటా ఏసీ ఆటో, స్కూటీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న రాజు (20) తీవ్ర గాయాల పాలై.. చికిత్స పొందుతూ మృతి చెందాడు.



ప్రభు (ఫైల్)

అదేరోజు మరొక ఘటనలో.. మండల పరిధిలోని చింతకుంట శివారులో ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో ప్రభు (35) అనే వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా.. జోగిపేట ప్రభుత్వాస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతున్న అతడు పరిస్థితి విషమించి బుధవారం రాత్రి మృతి చెందాడని ఎస్సై తెలిపారు. ఈ రెండు ఘనలపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సామ్య నాయక్ చెప్పారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రి ముందర గల బస్‌స్టాపు దగ్గర ఓ గుర్తు తెలియన వ్యక్తి మృతదేహం లభ్యమైన ట్టుపట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. బస్టాపు ఎదుట ఓ వ్యక్తి పడి ఉన్నాడని స్థానికులు తెలపడం తో.. హుటా హుటినా ఘటనా స్థలానికి చేరుకుని అతన్ని ఆసుపత్రికి తరలించ గా.. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. మృతుని వయస్సు 40 నుంచి 45 మధ్య ఉంటుందన్నారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచా మని.. ఎవరైనా గుర్తు పడితే 8712656728కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

వివాహ వేడుకలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

నియోజకవర్గంలోని శంకరంపేట్ మండలం మేడ్పాట్పల్లి గ్రామానికి చెందిన గాజు లింగయ్య కుమారుడి వివాహ వేడుకలో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంజిరెడ్డి సర్పంచ్, ఉపసర్పంచ్ సంగయ్య, కాయత సాయిలు, రాజు కుమార్, సుభాష్, కాయత చిన్న సాయిలు, రాజు మాజీ ఎంపీపీ పాల్గొన్నారు.

వివాహానికి జిన్నారం ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం



మండలంలోని నల్తూరు గ్రామానికి చెందిన యాట పాండు, శ్యామల దంపతుల కూతురు శిరీష పెండ్లికి గురువారం జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సాయం అందించారు. జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాయకోటి లక్ష్మణ్, జిన్నారం మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రయ్య, నల్తూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కార్యదర్శులను తక్షణమే పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

తమ సమస్యలను పరిష్కరించాలని జూనియర్ కార్మికులు గత 14రోజులుగా చేస్తున్న సమ్మెకు జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి గురువారం మద్దతు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష శిబిరానికి హాజరై మద్దతును ప్రకటించి మాట్లాడారు. 14 రోజులుగా జూనియర్ కార్యద ర్శులు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. సమస్యల ను పరిష్కరించకుండా.. విధుల్లో చేరకపోతే తొలగిస్తామని హెచ్చరించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్రంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని.. అప్పుడుపీ వైఖరులు అన్నింటికీ చరమ గీతం పాడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చిరాక్‌పల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ జహీరాబాద్ నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు కడియం నర్సింపలు మలికార్జున్, జనరల్ సెక్రటరీ నిషా, వైస్ ప్రెసిడెంట్ ఆదిత్య పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్ యూత్ నాయకుడి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-న్యాల్‌కల్



బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు స్వప్న భాస్కర్ అధ్వర్యంలో గురు వారం ఆయన అనుచ రుడు, బీఆర్ఎస్ యూత్ నాయకులు మొహమ్మద్ ఆసిఫ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌తో కేక్ కట్ చేయించి స్వప్న భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, ఆయన అభిమానులు, యువకులు సైతం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో బి. భాస్కర్, ఎర్రోళ్ల ప్రభాకర్, అనంత నవీన్‌కుమార్, ఆనంద్, జయరాజ్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఉపాధి పనుల పరిశీలన

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని మామిడ్గి, గణేష్‌పూర్, హుస్సెలి, శంశోల్లాపూర్ , వడ్డి, గుంజేట్టి, న్యాల్‌కల్, ముంగి గ్రామాల్లో ఈజీఎస్ ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయో ఎంపీడీఓ వెంకటేరెడ్డి గురువారం పరిశీలించారు. రోజుకు ఎంతమంది ఉపాధి కూలీలు పనులకు వస్తున్నారో అడిగి తెల్సుకున్నారు. కూలీలకు డబ్బులు వస్తున్నాయా లేదా ఆరా తీశారు. ఎండా కాలంలో నర్సరీ మొక్కలు పెంపకం పట్ల జాగ్రత్తలు వహించాలని.. నిత్యం నీరు పోస్తూ ఎండి పోకు ండా చూడాలని సర్పంచ్‌లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచిం చారు. గ్రామ పంచాయతీ పనుల్లో నిర్లక్ష్యం చేయ కూడద న్నారు. అంతకుముందు మామిడ్గిలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి.. రోజు ఎంతమంది పరీక్షలు చేయిం చుకుంటు న్నారో అడిగి తెల్సుకున్నారు. పంచాయతీ కార్య దర్శి నాగ భూషణం, మామిడ్గి సర్పంచ్ చంద్రప్ప, మండల ఫీల్డ్ అసి స్టెంట్ల అధ్యక్షుడు మామిడ్గి జగన్నాథ్‌రెడ్డి తదితరులున్నారు.

ఐక్యతతోనే పద్మశాలీల అభివృద్ధి



నవతెలంగాణ-సదాశివపేట

ఐక్యతతోనే పద్మశాలీలు అభివృద్ధి చెందుతారని సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ అన్నారు. ఈనెల 16న సంగారెడ్డి వైఎంఆర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించే పద్మశాలి సంఘం రాష్ట్ర ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం చేనేత సహకార సంఘంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర యువత అధ్యక్షులు గందేమల్లె రాజు, పట్టణ పురపాలక సంఘం వైస్ చైర్మెన్, చేనేత సహ కార సంఘం అధ్యక్షులు చింత గోపాల్, పద్మశాలి సంఘం అధ్యక్షులు అంబటి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి చిలువరి రవితో కలిసి ఆయన పాల్గొని సమావేశంలో చర్చిం చారు. అనంతరం పట్టణంలోని ఏడు కాలనీల పద్మశాలీల కు సభ్యత్వ నమోదు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి కోశాధి కారి రుక్మయ్య, పట్టణ గౌరవ అధ్య క్షులు డాక్టర్ మార్కండేయ, చేనేత సహకార సంఘం మేనేజ ర్ సిల్వర్ ఎంకన్న, చింతా ఆనంద్, మునిపల్లి రామ కృష్ణ, ఆంజనేయులు, రవీందర్, శేఖర్, సదాశివపేట పట్టణ ఏడుకే రిలా పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రసూతికెళ్తే పైసలే..

- సర్కార్ దవాఖానాలో కాసుల దాహం
- రూ.2 వేలివ్వాలంటూ డిమాండ్

ప్రసూతి కోసం సర్కార్ దవఖానాకెళ్తే పైసలియ్యక తప్పట్లే. ఉచిత వైద్య సేవలకు కూడా దబ్బులు గుంజుతున్నరు. కింది నుంచి మొదలు వైద్యుల వరకు ఎంతో కొంత ముట్టజెబితే తప్ప కాన్పు బెడ్ దొరికేట్లులేదు. డిశ్చార్జి అయ్యేది. గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సేవలకు లంచం అనే జబ్బు పట్టింది. ఇంతతకి ఇదెక్కడో అనుకుంటున్నారా...! సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రం పరిస్థితి.

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటో క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా సాగుతోంది. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసూతి సేవల కోసం గర్భిణలు వస్తున్నారు. ఉచితంగా వైద్య సేవలు చేయడమే కాకుండా కేసీఆర్ కిట్ కూడా ఇస్తుండడంతో పేద, నిరుపేదలే కాకుండా ఉన్నత వర్గాలకు చెందిన కుటుంబాల నుంచి కూడా ప్రసూతి సేవల కోసం సర్కారు దవాఖానాల్లోనే చేరుతున్నారు. మరో పక్క ప్రభుత్వం వంద శాతం సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కూడా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా సాధారణ కాన్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎక్కువ మంది గర్భిణులు జిల్లా కేంద్రలోని ఆసుపత్రికి వస్తున్నారు. మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో చేరి వైద్య సేవలు పొందుతున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ఆ విభాగంలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వైఖరి మాత్రం విచిత్రంగానే ఉంది. గర్భిణులకు ప్రసవ సేవలు ఒకపక్క చెపుతుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో డబ్బులు ముట్ట చెప్పితేనే వైద్యం అందిస్తున్నారు. ప్రసూతి ఆసుపత్రిలో లంచాలు తారా స్థాయికి చేరాయి. పైసా ఖర్చు లేకుండా బయటకు వెళ్లడం కష్టంగా మారింది. వార్డు క్లీనింగ్ చేసే వారు మొదలు లేబర్ రూమ్ వరకు ప్రతి ఒక్కరికి డబ్బులు ముట్టజెప్పాలిందే. ప్రతి విభాగానికో రేటు



నిర్ణయించుకున్నారు. డెలివరీ చేసినందుకు గాను రూ .2 వేలు, రూపాయలు ముట్ట చెప్పాల్సిన పరిస్థితి నెలకొంది. డెలివరీ సమయంలో గర్భిణీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు రూపాయి ఖర్చు పెట్టకుండా ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని ప్రతి సమావేశాలలో చెబుతున్న కిందిస్థాయిలో పైసా ఖర్చు పెడితేనే వైద్యం అందుతుందని పలువురు అంటున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఉంది ఇలాంటి పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. నిరుపేదలై ఉన్నవారే ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుంటారని వారి నుండి ముక్కుపుండి వసూలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని విధంగా ఉంటే మారుమూల ప్రాంతంలో ఇంకా ఏ విధంగా ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం లంచం తీసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కష్టంతో కాకుండా.. ఇష్టంతో చదవాలి

- పటాన్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి
- ఇంటర్ ఫలితాల్లో ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యార్థుల విజయకేతనం

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఇంటర్ ఫలితాల్లో ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థలు (పటేల్ గూడ) బ్రాంచ్ విద్యార్థులు విజయ కేతనం ఎగరవేశారు. 95శాతం పాస్‌తో పాటు జూనియర్ ఇంటర్ 465, 464 ,463 ,461.. సీనియర్ ఇంటర్ లో 984 స్టేట్ మార్కులతో పాటు 50 మందికి పైగా 400 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి పటేల్ గూడ బ్రాంచ్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో పటాన్ చెరు డిఎస్పి భీమ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకులు వచ్చిన విద్యార్థులతో పాటు 400 మార్కులకు పైగా వచ్చిన 50 మంది విద్యార్థులను వాళ్ళ తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం భీమ్ రెడ్డి మాట్లాడుతూ.. 10



ఎకరాలలో సువిశాలమైన మైదానం, ఇంటర్‌తో పాటు ఐఐటి, నీట్, డిఫెన్స్, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌తో పాటు ఎలాంటి మానసిక ఒత్తిడి లేకుండా విద్యార్థులు విద్యను అభ్యసించే ఆహ్లాదకరమైన వాతావ రణంలో విద్యను అందించి ఉన్నత ఫలితాలను అందించిన ఐఐటి చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పటేల్ గూడ బ్రాంచ్



ప్రిన్సిపల్ వి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మానసిక ఒత్తిడి లేకుండా రోజు ఆటల తో పాటు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించడమే ఇష్టా విద్యాసంస్థల ధ్యేయం అని చెప్పారు. ఈ సంవత్సరం నుండి 7 నుండి 10 తరగతులు కూడా ఐఐటి, డిఫెన్స్,ఇంటిగ్రేటెడ్ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కార్తీక్ కోట, డైరెక్టర్ వినోద్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ..

నవతెలంగాణ- జోగిపేట

శ్రీ సత్యసాయి సేవా సమితి జోగిపేట ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్‌లో గురువారం 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఎండాకాలం ఎండలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వారు తెలిపారు. మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

గురుకుల విద్యార్థిణులకు ఎమ్మెల్యే అభినందనలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిణులను ఎమ్మెల్యే మాణిక్ రావు అభినందించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయానికి కళాశాల విద్యార్థులతో పాటు అధ్యాపకులు వచ్చారు. రంజోల్ కళాశాలలో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించినందున.. వారిని ఎమ్మెల్యే సత్కరించి అభినందనలు తెలిపారు. కే శిరీష బైపీసీ మొదటి సంవత్సరంలో రాష్ట్రస్థాయి 3 ర్యాంకు 436/440, శ్రీజ 984/1000, షబానా 979/100, మమత 977/1000, ప్రియాంకా 460/470, ఈశ్వరి 486/500, అంకిత 486/500 సాధించినట్టు వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ లక్ష్యంతో నైతే గురుకులాలను ఏర్పాటు చేసిందో.. విద్యార్థులు కష్టపడి చదివి ఆ లక్ష్యాలను చేరిస్తున్నారన్నారు వారికి అన్ని విధాల సహకరిస్తున్న అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, సూపరింటెండెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు 14 రోజుల నుంచి న్యాయమైన డిమాండ్‌లతో సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. వెంటనే సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. సమ్మెను పరిష్కరించవలసింది పోయి బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయడంతోపాటు.. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మూడేండ్లకే రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు అయినా ఎందుకు చేయడం లేదన్నారు. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు తెస్తున్న



వారిపై నిర్లక్ష్యం తగదన్నారు. సమ్మె చేస్తున్నారని పేరుతో నోటీసులు పంపి టర్మినేట్ చేస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. వారి సమస్యలు పరిష్కరించకుంటే.. వారికి సీఐటీయూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు, బుచ్చిబాబు, వనజ, మల్లేష్, మహేందర్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలను వెంటనే చెల్లించాలి



- పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

నవతెలంగాణ-సదాశివపేట

ఉపాధి హామీ కూలీలకు బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని.. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పిం చాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఆత్మకూర్, ఎన్మపల్లి గ్రామాల్లో గురువారం ఉపాధి హామీ పనుల గురించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘ బృందం పర్యటి ంచింది. కాగా నాలుగు నెలలుగా ఉపాధి బకాయిలు రావడ ం లేదని.. కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదని పని.. ప్రదేశం లో కనీస సౌకర్యాలు లేవని కూలీలు బృందం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సదరు సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ యూనిస్‌కు వినతి పత్రం అందజేశారు. అనం తరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నరసింహులు మాట్లాడుతూ.. కూలీలకు గత 4 నెలలుగా డబ్బులు రాకపోడంతో.. తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు, మంచినీళ్లు, మెడికల్ కిట్టు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, పని ముట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని.. లేని యెడల కూలీలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి టి ఏషోబు, మండల ఉపాధ్యక్షులు ఎం.మల్లేష్ పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఎంకి పోస్ట్‌కార్డ్స్





నవతెలంగాణ-సంగారెడ్డి

ఐకేపీ వీవోఏల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి, సంబంధిత మంత్రికి ఉత్తరాలు రాసి గురువారం సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద గల పోస్ట్‌బాక్స్‌లో ఉత్తరాలు వేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఐకెపి వివోఏ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నగేష్ మాట్లాడుతూ.. ఐకెపి వీవోఏలు 20 ఏండ్ల నుంచి పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. సభలు, సమావేశాలు జయప్రదం చేస్తున్నారు. అలాంటి వారి న్యాయమైన డిమాండ్ల కోసం 25 రోజుల నుండి సమ్మె చేస్తున్నా.. పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తున్నదన్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి వీవోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26 మే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిత, వీరేశం, కవిత, భాగ్యలక్ష్మి, కాంతమ్మ, స్వప్న, యమునా, లక్ష్మి వీవోలు పాల్గొన్నారు.

జోగిపేట : 25వ రోజైన గురువారంపోస్టుకార్డులతో వీవోఏలు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఎం కేసీఆర్, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావులకు పోస్టు కార్డులు రాశారు. సెర్ప్ ఉద్యోగు లుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓ ఏల అధ్యక్షులు మల్లయ్య, కార్యదర్శి ఆంజనేయులు, కోశా ధికారి విజయ, వీఓఏలు స్వప్న, సునీత, పోచయ్య, లాయ కలి, భాగయ్య, ఫహీం, వాసవి, హర్ష, లక్ష్మి కవిత అనిత రేణుక మానస, గోపాల్,అశోక్, వీరమని, సువర్ణ, సుప్రియ, చంద్రిక, అఫ్సర్, లక్ష్మణ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు రక్షణ కరువైంది..

నవతెలంగాణ-సదాశివపేట

నవోదయ గురుకుల పాఠశాలలో బాలికలకు రక్షణ కరువైంది.. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ పట్టణ కార్యదర్శి పి వినోద ఆరోపించారు. సదాశివపేటలోని బాలికల నవోదయ గురుకుల పాఠశాలలకు ఎన్నో ఆశలతో తల్లిదండ్రులు పంపిస్తే.. అక్కడ కూడా బాలికలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన అధికారులు.. అభం శుభం తెలియని బాలికలకు మాయ మాటలు చెప్పి లైంగికదాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కొన్ని సందర్భాలల్లో 13, 14 ఏండ్లు కూడా లేని బాలికలు గర్భం దాల్చిన ఉదాహరణలు ఉన్నాయని వాపోయారు. ఇలాంటి హాస్టళ్లపై రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇంతటి ఘాతకానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాల ఎంట్రన్స్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు



చేయాలని.. ఆ ఫుటేజీలను జిల్లా కేంద్రానికి అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు చెకప్ చేస్తూ ఉండాలన్నారు. బాలికలు ఉండే హాస్టల్‌లో వార్డు నుంచి సెక్యూరిటీ గార్డ్ వరకు మహిళా సిబ్బందిని నియమించాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కండ్లు తెరిచి గురుకుల నవోదయ హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం. రాధిక, ఆ.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అందోల్‌లో తిరు కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ గ్రామంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ భూనిలా సమేత రంగనాథస్వామి వార్షికోత్సవంలో భాగంగా తిరు కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వాహకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు మఠం భిక్షపతి దంపతులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికారు. వేద పండితులు, ఆలయ పూజారి శ్యామ్నాథ్ శర్మ



ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని నిర్వాహకులకు భిక్షపతి సూచించారు.

వేగం పెంచిన కొనుగోలు కేంద్రాలు

- సెంటర్‌కు వచ్చిన రెండు రోజుల్లోనే కొనుగోళ్లు

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని గ్రామాల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు వేగం పెంచారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా.. వచ్చిన రెండ్రోజుల్లోనే తూకం వేసి పంపిస్తున్నారు. కాగా గత 15 రోజుల క్రితం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. కానీ ఇటీవలే వర్షాలు పడడంతో.. కోతలు ఎక్కువగా జరగలేదు. వర్షం ఆగిపోవడంతో.. గత వారం రోజుల నుంచి కోతలు జోరు అందుకున్నాయి. వరి యంత్రాల వెంబడి ఉండి మరీ పంటలు కోయిస్తున్నారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం అధికంగా వస్తున్నది. ఈ క్రమంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా.. నిర్వాహకులు త్వరత్వరగా తూకాలు వేస్తున్నారు.



తేమశాతం 14, 15 నుండి 16, 17 మ్యాచర్ వచ్చిన వాటిని వెంబడే తూకం వేసి లారీలో తమకు కేటాయించిన రైస్ మిల్లులకు పంపుతు న్నావని.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పుల్కల్ ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్ అనంత రావు కులకర్ణి చెబుతున్నారు. గతంలో రైతులు నెలల



తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడి కాపులు కాసేవారని.. ఈసారి అలా కాకుండా కేంద్రానికి వచ్చిన రెండు రోజుల్లోనే తూకం చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న పిఎసిఎస్ కొనుగోలు కేంద్రం సిబ్బంది గత పది రోజుల వ్యవధిలోనే 35 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా ఎంత ధాన్యం వచ్చినా కొనుగోలు చేస్తామన్నారు. రైతులు ఎలాంటి అపోహాలకు గురికాకుండా నేరుగా తమ ధాన్యాన్ని తమ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి అధిక లాభాలు పొందాలన్నారు వరి ధాన్యం కొనుగోలు చేయడంలో తమ సహకార సంఘాన్ని మండలంలో నే ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి




రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్) : వేసవి కాలంలో యువకులు ఇతర ఆలోచనలు లేకుండా క్రీడలపై దృష్టిని సారించి క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి సూచించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాలతో గురువారం మనోహరాబాద్ మండలం కేంద్రంలో యువజన క్రీడాకారులు నాగరాజు యువతకు బాస్కెట్ బాల్ క్రీడ వేసవి కాల శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి చేపడుతున్న సీఎం కప్ పోటీలలో పాల్గొని మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభను కనబరిచి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటి గోవర్ధన్‌గౌడ్, అజయ:గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

3



మెదక్

శుక్రవారం 12 మే 2023

మన ఊరు మనబడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : మన ఊరు మనబడి కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అధికారులు, సర్పంచులకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నర్సాపూర్, చిలిప్‌చెడు మండలాల అధికారులు, సర్పంచులతో మన ఊరు మన బడి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సర్పంచులు కలిసికట్టుగా ఉండి పనులను పూర్తి చేయాలని సూచించారు. బిల్లుల కోసం సర్పంచులు అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి బిల్లులు త్వరగా వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శైలేష్ కుమార్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డిపిఓ సాయిబాబా, డీఈఓ రాధా కిషన్, ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆయా మండలాల అధికారులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్ చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన దాసరి ప్రవళికకు గురువారం ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషను పంపిణీ చేశారు. అయితే ఈ కుట్టు మిషన్‌ను ప్రసాద్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ , జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా చేతుల మీదుగా దాసరి ప్రవళికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఉప సర్పంచ్ పద్మా వెంకటేష్, తదితరులు ఉన్నారు.

వాలీబాల్ కిట్టు అందజేత



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని వెంకటాపూర్ కె గ్రామంలో మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ యూత్ సభ్యులకు వాలి బాల్ కిట్టును అందజేశారు. అలాగే ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుకునూరుమ మహేష్ , జనగామ భాస్కర్‌ల కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్కరి కుటుంబానికి రూ.5 వేల చొప్పున రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దామర చెరువు సర్పంచ్ శివప్రసాద్, నార్లపూర్ ఎంపిటిసి రాజిరెడ్డి, సిద్ధ రాములు, భాస్కర్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, జాల శ్రీకాంత్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డికి బయలుదేరి వెళ్లిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-నర్సాపూర్

సంగారెడ్డిలో నిర్వహించతల పెట్టిన నిరుద్యోగ మార్చ్‌కు గురువారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సింగయపల్లి గోపి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌ల ఆధ్వర్యంలో నిరుద్యోగులు, బీజేపీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. అంతకుముందు నర్సాపూర్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంఘసాని సురేష్, బుచ్చేష్ యాదవ్, రాజేందర్ , బాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)



వేసవి కాలంలో యువకులు ఇతర ఆలోచనలు లేకుండా క్రీడలపై దృష్టిని సారించి క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి సూచించారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాలతో గురువారం మనోహరాబాద్ మండలం కేంద్రంలో యువజన క్రీడాకారులు నాగరాజు యువతకు బాస్కెట్ బాల్ క్రీడ వేసవి కాల శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుంచి చేపడుతున్న సీఎం కప్ పోటీలలో పాల్గొని మండల స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రతిభను కనబరిచి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఈటి గోవర్ధన్‌గౌడ్, అజయ:గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

పదిలో మండల టాపర్‌గా కావ్య



నవతెలంగాణ-చిలిపిచెడు

చిలిపిచేడ్ మండలంలో చండూరు గ్రామానికి చెందిన కావ్య 9.5 జిపిఎ సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. కావ్య చండూరు గ్రామం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి చండూరు గ్రామ పేరును మండలంలో ముందంజలో ఉంచింది. మండలంలో మొత్తం 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అందులో భాగంగా చండూరు గ్రామానికి చెందిన ఎల్లపురం భూమయ్య బాలమణి కూతురు కావ్య మండల టాపర్‌గా నిలిచింది. చండూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బాలమణి భూమయ్య కూతుర్లు ముగ్గురు ప్రతి సంవత్సరం ఒక్కొక్కరు మండల టాపర్‌గా నిలవడం అదృష్టం.

శ్రీ జగదాంబ భవానీ మాత వార్షికోత్సవంలో పాల్గొన్న పట్నం మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

కొండాపూర్ మండలం దొబ్బకుంట తండాలోని శ్రీ జగదాంబ భవానీ మాత శ్రీ సేవాలాల్ మహారాజ్ 7వ వార్షికోత్సవంలో డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు గిరిజన సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాండ మహిళ మణులు బోనాల ఊరేగింపు, నృత్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్నం మాణిక్యం మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్పిపి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రేమానందం, పట్నం మాణిక్యం యువసేన నాయకులు పాల్గొన్నారు.

పేదింటి వధువుకు ఆర్థిక సహాయం చేసిన జెడ్పీటీసీ



నవతెలంగాణ నర్సాపూర్

మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన గుండ స్వామి కూతురు వివాహానికి గురువారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా రూ. 10 వేల ఆర్థిక సహాయం చేయడంతో పాటు నెలకు సరిపడు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఉప సర్పంచ్ రాజుపేట పద్మా వెంకటేష్ , వార్డు మెంబర్లు సింహం, ఉన్నారు.

నవవధువుకు పదివేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-కౌడిపల్లి

నవవధువుకు దివంగత చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. మండల పరిధిలోని సదాశివపల్లి గ్రామానికి చెందిన బెంది నర్సింలు లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా ప్రథమ పుత్రిక మైత్రికి ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా గ్రామ సర్పంచ్ శోభా నర్సింగరావు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెళ్లిళ్లకు బియ్యం అందజేసి నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల వెంకటయ్య, నాగరాజు, శేఖర్, గొల్ల మల్లయ్య, గొల్ల కృష్ణ, బోయిని అంజయ్య, కృష్ణ గౌడ్, నాయిని గోపాల్ తదితరులు పాల్గొన్నారు

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

రైతులు అధైర్య పడవద్దు

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకుంటుంటుందని రైతులు అధైర్యపడవద్దని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రంగాయిపల్లి, చెట్లగౌరారం, లింగారెడ్డిపేట, పర్కిబండ, కూచారం గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ పథకాలను తీసుకువచ్చి సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నట్టు తెలిపారు. అకాల వర్షాలకు నష్ట పోయే రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకుంటున్నట్టు తెలిపారు. రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు శివ్వగోని సుగుణమ్మ నాగభూషణం, నర్సయ్య, పూల అర్జున్, జక్కిడి నరెందర్‌రెడ్డి, బొడ్డు వెంకటేశ్వర్లు,, ఉపసర్పంచ్‌లు జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్, శ్రీహరిగౌడ్, నవీన్, ఐకెపి ఏపీఎం పెంటాగౌడ్, మాజీ ఎంపీటీసి నర్సింలు, నాయకులు మహబూబ్‌రెడ్డి, నరేస్‌రెడ్డిలతో పాటు మహిళా సంఘాల నాయకురాళ్లు, రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నవతెలంగాణ-నర్సాపూర్ : గ్రామాలలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని లాభపడాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అన్నారు. గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ పండించిన పంటలను మార్కెట్‌లో తక్కువ ధరలకు అమ్ముకుని అన్నదాతలు ఆగం కావొద్దనే ఉద్దేశ్యంతోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మద్దతు ధరలను చెల్లించి ప్రభుత్వమే దాన్యాన్ని కొనుగోలు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సదావకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, సర్పంచ్ అనూష అశోక్ గౌడ్, ఎంపీటీసీ దశరథ,ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీ వారాల సరిత, మాజీ సర్పంచ్ హంస హర్షనాయక్, ఐకేపీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతం చేయాలి







నవతెలంగాణ-హవేలి ఘనపూర్

ముఖ్యమంత్రి కప్పు క్రీడా పోటీలకు అభ్యర్థుల కొరకు ఎంపిక నిర్వహించడం జరుగుతుందని హవేలీ ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షత మండల అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఖోఖో , వాలీబాల్, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా పేర్లు ఆయా గ్రామాల్లో గ్రామ సెక్రెటరీ వద్ద నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 15వ తేది నుంచి 17వ తేది వరకు తారీకు వరకు హవేలీ ఘనపూర్ జెడ్పీహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, క్రీడా పోటీల్లో పాల్గొనే వారు ప్రతి గ్రామం నుంచి స్థానిక పంచాయతీ సెక్రెటరీకి అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వాలని తెలిపారు. యువత అధిక సంఖ్యలో పోటీల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీరామ్, ఎస్సై శేఖర్, మండల నోడల్ ఆఫీసర్ మధుమోహన్, స్పోర్ట్స్ ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట

మే నెల 15వ తేదీ నుంచి 17 వరకు నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జయరాజ్‌లు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగే క్రీడల గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే సీఎం కప్ మండల స్థాయి క్రీడలను చేగుంట మండలలో మే 15వ తేది నుంచి 17వ తేది వరకు నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు చేగుంట మండల పరిషత్ కార్యాలయం, మండల వనరుల కేంద్రంలో క్రీడాకారుల నివేదిక సమర్పించాలని వారు కోరారు, చేగుంట లోకల్ క్రీడాకారులు అనేక క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి, అంతర్జాతీయ, స్థాయిలో పతకాలు సాధించిన ఘనత చేగుంట మండలానికి దక్కిందన్నారు. మండలంలో వివిధ ఆటలకు సంబంధించిన క్రీడాకారులు అనేక మంది మండలంలో ఉన్నారని, వీరందరూ క్రీడల్లో పాల్గొని చేగుంట మండల కీర్తిని జిల్లా స్థాయిలో నిలిపి మంచి గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎంపీడీవో ఆనంద్ మేరీ, మండల నోడల్ అధికారి రమేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, ఎస్సై ప్రకాష్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్, పిఈటి మంజులత, అంజా గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా నిజాంపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలకు చైర్మన్‌గా ఎంపీపీ, ఎమ్మార్వో జెడ్పిటిసి, ఎంపీడీవో, ఎస్సై, ఎంఈఓ, పిటిలను కమిటీ మెంబర్స్‌గా నియమించారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో (కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్) పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొనాలనే ఉత్సాహం కలిగిన వారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటల సమయంలోగా ఆధార్ కార్డు తీసుకుని వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ వినయ్, ఇన్చార్జ్ ఎంపిఓ వెంకట నరసింహారెడ్డి, ఆర్ ఐ గంగాధర్ గౌడ్, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, హెడ్ మాస్టర్ శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, దయాకర్, లక్ష్మణ్, మోహన్ రెడ్డి, మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నర్సాపూర్

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలను దూరం చేసుకోవాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు, శివ్వంపేట ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సర్పంచ్ కొడకంచి అనూష అశోక్ గౌడ్, ఎంపీటీసీ దశరథతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హరికృష్ణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పూర్తిగా ప్రభుత్వ ఖర్చులతోనే మన గ్రామంలోకి వైద్య బృందం వచ్చి ప్రతి వ్యక్తికి కూడ కంటి పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను కూడ అందించే ఒక మహత్తరమైన కార్యక్రమమే కంటివెలుగు కార్యక్రమమన్నారు. కంటి వెలుగు కార్యక్రమనికి ప్రతి ఒక్కరూ కూడ సహకరించాలని ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ వెంక ట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మాధవరాజు, సూపర్ వైజర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు వరలక్ష్మి, దీనా, ప్రసన్న ఆశవర్కర్లు రేణుక, షాయిన్, లక్ష్మి పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ తమన్నా గారి కృష్ణవేణి, వైస్ ఎంపీపీ అందే ఇందిరల ఆధ్వర్యంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించుకొని ప్రభుత్వం అందించే ఉచిత కంటి అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోహెల్త్ సూపర్వైజర్ ఉజ్వల రాణి, డాక్టర్ సౌజన్య, ఆప్తోమెటిక్ సాగర్, ప్రశాంత్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు రాజేష్, సత్తయ్య, బాపురెడ్డి, బిక్షపతి రెడ్డి, ఏఎన్ఎంలు అరుణ, అంజలి,కళ్యాణి, ఆశా వర్కర్లు పద్మ, పావని, అంగన్వాడీ టీచర్లు రాజమణి, లలిత, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్న సీఎం

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్ మహిపాల్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వారికి పావలా వడ్డీ రుణాలను ఇచ్చి ఆదుకుంటున్నట్టు రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రసిడెంట్, గ్రామ సర్పంచ్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రానికి చెందిన కావేరి, తాడెపు భాగ్యమ్మలు సెర్ప్ ద్వార మహిళా సంఘాల ఆధ్వర్యంలో బ్యాంకు రుణాలను పొంది ఎంటర్‌ప్రైజెస్, కిరాణా దుకాణాలను ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రుణాలు పొందిన ప్రతి ఒక్కరు సకాలంలో రుణాలను చెల్లించి పావలా వడ్డీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దాంతో కుటుంబాలు బాగుపడతాయిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఐపీఎం పెంటీగౌడ్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, సీసీ కృష్ణవేణి, నాయకులు రావెల్లి కృష్ణ, ఆత్మా డైరెక్టర్ తాడెపు రేణుకా మహేందర్, వెంకట్‌రెడ్డి, దశరథ్, కృష్ణ, నవీన్ శర్మ, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, భిక్షపతి, మహిళా సంఘాల లీడర్లు, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థికి సన్మానం



నవ తెలంగాణ-చేగుంట : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన బొర్రా సత్యనారాయణ కుమారుడు బొర్రాసాయిరాం 10/10 జీపీఏ సాధించారు. విద్యార్థి బొర్రా సాయిరాంను స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ శాలువతో సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. చేగుంట మండలంలోని చందాయి పేట గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులు100 శాతం పాస్ కావడం సంతోషకరంగా ఉందని తెలిపారు.

నరేష్‌ను సన్మానించిన గాలి అనిల్ కుమార్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన దాడిగా నరేష్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ సన్మానించారు. మాల మహానాడు యువజన మెదక్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా గురువారం సాయంత్రం పటాన్‌చెరులో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ కార్యాలయంలో దాడిగా నరేష్ ను గాలి అనిల్ కుమార్ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శివంపేట మండల యూత్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

పేదింటి వధువులకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పేదింటి వధువుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గురువారం శివం పేట మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన సత్తెమ్మ వెంకటేష్ దంపతుల కూతురు లాస్య వివాహానికి. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇందిరా యాదగిరి దంపతుల కూతురు ఐశ్వర్య వివాహానికి. నర్సాపూర్ పట్టణానికి చెందిన రేణుక కీర్తిశేషులు నరసింహులు దంపతుల కూతురు పూజిత వివాహానికి బండారి గంగాధర్ పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ సర్పంచ్ యాదగిరి ,పెద్దపులి శంకర్ ,పెద్దపులి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-రేగోడు : విద్యార్థి దశలోనే మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని వీరశైవ లింగాయత్ ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బిజిలిపురం చిన్న వీరప్ప అన్నారు. రేగోడు మోడల్ పాఠశాలలో చదివి ఇటీవల 10వ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వీరశైవ లింగాయత్‌కు కులానికి చెందిన గోపనపల్లి శివచరణ్, (9.8), తూర్పు అజయ్ కుమార్ (9.7)లకు శాలువా కప్పి సన్మానించారు. వీరశైవ లింగాయత్ సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ నాగప్ప గారి వీరప్ప, రేగోడు ఉన్నంత పాఠశాల చంద్రశేఖర్, రేగోడు ప్రాథమిక పాఠశాల చైర్మన్ బసవరాజ్, వీరశైవ లింగాయత్ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలి

పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పీఏసీఎస్ సొసైటీల ద్వార ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను వేగవంతం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్టారెడ్డి ఆదేశించారు. గురువారం మండలంలోని దండుపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున వెంట వెంటనే ధాన్యం కొనుగోలు చేసి భద్రంగా తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం తేమ ఎంత ఉండాలో చూసి సేకరణ చేయాలని తేమ ఎక్కువగా ఉండి తీసుకుని తరలిస్తే మిల్లులో చెక్ చేసి ఆ తరుగు ప్రతి రైతుపై పడుతుందని రైతులకు నష్టం కలగకుండా జాగ్రత్తగా పరీక్షించి ధాన్యంను సేకరించాలని సూచించారు. పీఏసీఎస్ కొనుగోలు కేంద్రంలో సేకరించిన 1167 బస్తాల దాన్యాన్ని లారీల ద్వార మిల్లుకు తరలించారు. రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యంజాల లక్ష్మారెడ్డి, సెంటర్ ఇంచార్జ్ రమేష్, మన్నె గణేష్, నరేన్‌రెడ్డి, శ్రీహరిగౌడ్, నవీన్‌లతో పాటు రైతులు పాల్గొన్నారు.

పదిలో మెరిసిన ఆణిముత్యాలు





నవతెలంగాణ-ములుగు : విడుదలైన పదో తరగతి ఫలితాల్లో మామిడియాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు తమ సత్తా చాటారు. మల్కంటి నగేష్ ఉమా కూతురు హరిత 8.7 జీపీఏ సాధించారు. పల్లె మహేశ్ నర్సవ్వ కూతురు మౌనిక 8.2 జీపీఏ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. 10వ తరగతి ఫలితాల పట్ల సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్తా చాటిన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు

కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణత

నవతెలంగాణ-ములుగు : ములుగు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ స్పందన 9.2 జీపీఏ సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారి కె అరుణ తెలిపారు. పాఠశాలలో మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా మొత్తం 35 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. ఎస్ స్పందనతో పాటు 9.0 జీపీఏ బి వైష్ణవి, ఏ విన్ని ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-తొగుట : పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణ మహోత్సవం రెండు రోజులుగా కొనసాగుతుంది. గురువారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్ది రాజుల ఉత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి పోచమ్మ బోనాలు ఊరేగింపు తీశారు. గురువారం రాత్రి కల్యాణోత్సవం సందర్భంగా పెద్దమ్మ పెద్దిరాజుల బోనాల ఊరేగింపు తీశారు. అనంతరం కల్యాణోత్సవం చేసిన తరువాత ఓడిబియ్యం పోయడం రాత్రికి ఉత్సవాలు ముగిశాయి. పోతా రాజుల నృత్యాలతో బోనాలు, దీపాల కాంతులతో ఊరంతా పండుగ శోభ సంతరించుకుంది. ముదిరాజ్ కుటుంబాలు ఆనందోత్సవాలలో మునిగి పోయారు.

సోమేశ్ కుమార్‌ను కలిసిన డాక్టర్ వైద్యనాథ్



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ముఖ్య సలహాదారులుగా నియమితులైన సోమేశ్ కుమార్ గురువారం సంగారెడ్డి జిల్లా టీజీవో అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్, పుల్కల్ ఎంపీడీవో పుల్కల్ మధులతలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

వాయిదాపడ్డ ఓపెన్ స్కూల్ పరీక్ష

నవతెలంగాణ-మెదక్ టౌన్

వాయిదా పడిన ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ ఎకనామిక్స్ తెలుగు మీడియం పరీక్ష ఈ నెల 13న ఉదయం 9 గంటల నుంచి మధ్యాన్నం 12 గంటల వరకు నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ తెలిపారు. అభ్యర్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష మొదలైన 5 నిముషాల తరువాత ఎట్టి పరిస్థితులలో అనుమతించబడదన్నారు. కాలిక్యు లేటర్, సెల్ ఫోన్ వంటి నిషేదిత వస్తువులు అనుమతించబడవని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సంబంధిత పరీక్షా కేంద్రాల బాద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఏదైన సమాచారం కొరకు 80084 03635 కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

క్రీడా స్థలాన్ని పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ-మద్దూరు

మే నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే సీఎం కప్పు క్రీడోత్సవాల సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో క్రీడా స్థలాన్ని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే సీఎం కప్పు క్రీడల కోసం మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే క్రీడలకు మండలంలోని అన్ని గ్రామాల్లోని క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భూపతి ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి, ఎస్సై నారాయణ గౌడ్, సర్పంచులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాంపల్లి సవిత, చంద్రశేఖర్, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, బోప్ప కనకమ్మ, పిడి ప్రేమ్ కుమార్, పిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన డీసీపీ



నవతెలంగాణ - సిద్దిపేట

స్థానిక కాకతీయ టెక్నో హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులను, పాఠశాల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను డీసీపీ మహేందర్ గురువారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలను సాధించవచ్చన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికి ఆదర్శం



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కంటి వెలుగు దేశానికి ఆదర్శం అని సర్పంచ్ కొంగరి నారాయణ అన్నారు. గురువారం నారాయణరావు పేట మండలం మాటేండ్ల గ్రామంలో రెండవ విడత ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర అవయవాలలో అతి ముఖ్యమైనది కన్ను కాబట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిలోపం నివారణ అరికట్టాలని ఉద్దేశంతో రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా కంటిపరీక్షలు చేయిస్తున్నారన్నారు. కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఎంపీఓ శ్రీనివాస్, ఉపసర్పంచి మునిగల రేణుక యాదగిరి, పంచాయతీ కార్యదర్శి రమేష్, వార్డు సభ్యులు, సిసి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు , హెల్త్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, ఆశా వర్కర్, సిఏలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెలు అందజేసిన ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన సోమా మంగమ్మ-పాండు కూతురు లిఖిత వివాహానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ పుస్తె మట్టెలను తన స్వంత ఖర్చులతో ఇవ్వగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిష్టాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, సిలివేరు శ్రీనివాస్ గౌడ్, దుర్గ ప్రసాద్, సుధాకర్, శ్రీనివాస్, నరేష్, మల్లేష్, బాలనర్సయ్య, బాలస్వామి తదితరులున్నారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ -దుబ్బాక

పదో తరగతి ఫలితాల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులోగల తెలంగాణ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని మచ్చ మాధురి,మండల పరిధిలోని ఆకారం జడ్.పి.హెచ్.ఎస్ కు చెందిన పెద్దారెడ్డి అభినయ,అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన టేకులపల్లి దీప్తి,వడ్ల శ్రావ్య లు 10 జిపిఏ సాధించారు.వీరికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఎంఈఓ జోగు ప్రభుదాస్,ఆయా పాఠశాలల హెచ్ఎం లు,సిఆర్పి నవీన్, పలువురున్నారు.

గజ్వేల్ నుండి భారీగా బిజెపి కార్యకర్తల తరలింపు



నవతెలంగాణ- గజ్వేల్

సంగారెడ్డిలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చుకు గజ్వేల్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో నందన్ గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్లు మండల అధ్యక్షులు బీజేవైఎం జిల్లా మండల నాయకులు మండల పదాధికారులు జిల్లా పదాధికారులు వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య బహిరంగ సభను జయప్రదం చేయాలి

- మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఈ నెల 15న హుస్నాబాద్ లో జరిగే సీపీఐ ప్రజా చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయాలని చాడ వెంకటరెడ్డి కోరారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిల్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. అనంతరం హుస్నాబాద్ పట్టణంలో సిపిఐ సీనియర్ నాయకులు దివంగత నేత గూళ్ళ ఆశయ సతీమణి మల్లవ్వల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఐలేని సంజీవరెడ్డి, కోహెడ కొమురయ్య, గూడ పద్మ, రాజకుమార్, స్వప్న, అరుణ, వడ్లూరి బాలవ్వ, జంగిడి సునీత, బాలయ్య, రఘుపతి, దుద్దెడ రాజయ్య, పిట్టల మొగిలయ్య పాల్గొన్నారు.

దౌల్తాబాద్ తైబజార్ వేలం



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం తైబజార్, పశువుల సంత వేలం నిర్వహించారు. పశువుల సంతను గొల్ల ఎల్లయ్య రూ.లక్ష 57 వేల 600లకు కైవసం చేసుకున్నారు. తైబజార్(అంగడి) వేలం కోసం నిర్ణయించిన కనీసం ధర 3 లక్షల 75 వేల 100 కాగా అత్యధికంగా బ్యాగరి శంభు లింగం 3 లక్షల 5 వేల 5 వందల రూపాయలకు వేలం పాట ముగించారు. నిర్ణయించిన కనీసపు ధర రాకపోవడంతో జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని ఈఓపీఆర్డీ గఫూర్ ఖాద్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి,వార్డు సభ్యులు నరేష్ గుప్త,కనకయ్య, ఏఎంసీ డైరక్టర్ నాగరాజు,మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, ఆది బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతిలో విజయం సాధించిన రవీంద్ర హైస్కూల్ విద్యార్థులు



నవతెలంగాణ-సిద్దిపేట

పదో తరగతి ఫలితాలలో స్థానిక రవీంద్ర హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ హరికిషన్ తెలిపారు. జి భార్గవి 10/10 జీ.పీ.ఏ , అర్చన, మణిప్రసన్న, శ్రీరామ్, వేణు 9.8 జిపిఏ, తన్మయి, వి. అంజనా, టి. లోకేష్, ఎన్. అఖిల్‌కుమార్ 9.7 జిపిఏ, నలుగురు 9.3 జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

మన ఊరు మన బడి పనులు ఆదర్శంగా నిలవాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్





నవతెలంగాణ-కొండపాక

సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే మన ఊరు మన బడి పనులు రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో గజ్వేల్ నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలలవారీగా హెచ్ఎం, ఎంఈవో, ఎంపీడీవో, ఏపీఓ, ఇంజినీరింగ్ విభాగం ఏఈ, డీఈలు, సర్పంచ్, కౌన్సిలర్లు, నిర్మాణ ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గనిష్ఠ మన ఊరు మన బడి పథకంలో చేపడుతున్న పాఠశాలల అభివృద్ధి పనులను రాష్టానికే ఆదర్శంగా నిలిచేలా పని చేయ్యాలని అధికారులను సూచించారు. ఈ పథకం చేపడుతున్న పనులు మే నెల చివర వరకు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చెసి పాఠశాల పున:ప్రారంభం వరకు కొత్త పాఠశాలల్లో పిల్లలు ఉండాలన్నారు. ఈ పథకం లో ఎలక్ట్రిసిటీ, తాగునీటి వసతి, మేజర్ మైనర్ (కిటికీలు, డోర్లు, స్లాప్, ఫ్లోర్) రిపేర్లు తప్పని సరిగా వేగంగా పూర్తి చేసి కలరింగ్ కు సమోదు చేసుకోవాలి. ఎన్ఆర్ఈజీఎస్, ఈజీఎస్ కింద చేసే పనుల్లో మరుగుదొడ్లు(రన్నింగ్ వాటర్), కిచెన్ షెడ్, సంపూ పూర్తి చేశాకే మిగతా ప్రహరీ, అదనపు తరగతి గదులు, భోజన శాల పనులు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో టెండర్ పనులు ప్రారంభం నుండి పూర్తి అయ్యేవరకు రోజువారిగా సమన్వయం తో పర్యవేక్షిస్తూ కాంట్రాక్టర్ తో పనులు చేయించాలన్నారు. వర్గల్, కొండపాక మండలాలతో పాటు పథక పనులు నత్తనడకన సాగుతున్న పాఠశాలను డిఈఓ పర్యవేక్షణ చేయాలన్నారు. నియోజకవర్గంలో సివిల్ పనుల్లో కొందరు కాంట్రాక్టర్ లు అలసత్వం ప్రదర్శిస్తున్నందున అందరినీ సమన్వయ పరిచి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈడబ్లుఐడిసి ఈఈ కి తెలిపారు. పాఠశాలల్లో సేవింగ్స్ ఉంటే సుం దరీకరణ చేయ్యాలి అందులో స్టిల్ అక్షరాలతో పాఠశాల బోర్డు తప్పనిసరి, పెద్ద గేట్ పైన ఆర్చ్, మెట్లకు గ్రానైట్, స్టేజ్ పక్కన గ్రానైట్, గడ్డి కార్పెట్, ఇతర పనులను చెయ్యాలి. సుందరీకరణ బాధ్యతలు ఆయా మండల ఎచ్ ఎం, ఎంఈఓ లు తీసుకోవాలన్నారు. ఎప్పటి పనులకు అప్పుడు ఎప్టిఓ జనరేట్ చేయాలని ఎఈ లకు తెలిపారు. అలాగే ఈజీఎస్ పనుల ఎప్టిఓ లను జనరేట్ చెయ్యడానికి ఎంపిడిఒ, ఎంపిఓలు ఎఈ లకు తోడ్పాటు నందించాలన్నారు. ఈజీఎస్ పనుల్లో వేగం పెంచడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం లో డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడబ్లుఐడిసి ఈఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

- ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పాములపర్తిలో వర్గల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో అంగడికిష్టాపూర్, ఎర్రవల్లి, శివారు వెంకటాపూర్‌లో ఐకెపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ,బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధ్యానం తీసుకొచ్చేటప్పుడు తేమ శాతం 17 ఉండేటట్లు చూసుకోవాలన్నారు. వరి మద్దతుధర మొదటి రకం రూ.2060, సాధారణ రకం రూ.2040గా ఉందన్నారు. కార్యక్రమంలో అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎర్రవల్లి సర్పంచ్ బాగ్యబిక్షపతి,శివారు వెంకటాపూర్ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు, ఎంపిటీసి గోలి నరేందర్ ,పీఏసీఎస్ జగదేవపూర్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, ఉపసర్పంచులు రాజు,కనకయ్య,ఐకెపి ఏపీఎం ఆనంద్,ఎవో నాగేందర్ రెడ్డి, సిసిలు రమేష్, కవిత,ఆర్ఐ నర్సింలు, ఏఈవోలు రజనీకాంత్, అశ్విని, విష్ణు,పీఏసీఎస్ డైరెక్టర్ లు రామస్వామి, యాదగిరి,ఆత్మ కమిటి డైరెక్టర్ నర్సింగారావు ,మహిళ సంఘాల సభ్యులు నాగమణి, దివ్య, బాలమణి, సంతోష, కనకమ్మ మహేశ్వరి, కవిత, నాయకులు సిలివేరు కిష్టాగౌడ్,అజయ్ పటేల్,బాలస్వామి, బాల్‌రెడ్డి, కుమ్మరి కనకయ్య, సుదర్శన్ గౌడ్, నరేందర్ రెడ్డి, వెంకటేష్, స్వామి, రాంచంద్రం, విజయ్, తదితరులున్నారు.

దళితులపై దాడులను అరికట్టాలి



నవతెలంగాణ-సిద్దిపేట

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరుసగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని దళిత సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిద్దిపేట లో జాయింట్ యాక్షన్ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జెఎసి నాయకులు పి.శంకర్, గుర్రాల శ్రీ నివాస్, కరికే శ్రీ నివాస్, బైరి వెంకటేశములు మాట్లాడుతూ మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో దళితుల భూమిని ఆక్రమించేందుకు అ స్థలం లో పెట్టిన అంబేద్కర్ విగ్రహన్ని మాయం చేసిన దుండగుల పై ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు అయినందున నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామ సర్పంచ్ అయ్యగారి నర్సింలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొనలేదని ప్రశ్నిస్తే దళితులను,బిసిలను దూషిస్తు బెదిరింపులకు పాల్పడుతున్న సర్పంచ్ పై కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ , ఎస్టీ కేసులలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు చెల్లించాల్సిన తక్షణ సహయం, నష్టపరిహారం ,పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు చెల్లించాల్సిన నిధులకు బిఆర్ ఒ లు ఇచ్చి ప్రభుత్వం నిధులను వెనక్కి తీసుకోవడం సిగ్గ చేటన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు దేవయ్య, మల్లికార్జున్, దాసరి ఎగొండ స్వామి, తుమ్మ శ్రీ నివాస్,చిప్పల యాదగిరి, బీమ్ శేఖర్, వినయ్, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య





నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల గ్రామంలో గురువారం జరిగింది. ఎస్సై యాదగిరి తెలిపిన వివరాల ప్రకారం తోరణాల గ్రామానికి చెందిన శీలం అశోక్(48) తనకున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆరు సంవత్సరాల క్రితం కూతురు వివాహానికి అప్పుచేసి పెళ్లి చేశాడు. అప్పు తీర్చడానికి దుబాయ్ వెళ్ళాడు అక్కడ కరోనా కారణంగా పని దొరకపోవడంతో మళ్లీ తిరిగి స్వగ్రామానికి వచ్చాడు. మరింత అప్పులు ఎక్కువ అవ్వడంతో ఏమి చేయలేక అప్పు చేసి తనకు ఉన్న ఎకరం పొలంలో వరి పంట వేశారు. పంట చేతికి వచ్చింది అప్పు తీరుతుందని సమయంలో వడగళ్ల వర్షానికి కారణంగా పూర్తిగా పంట దెబ్బతిన్నది. అప్పులు ఎక్కువై పంట నష్టమవడంతో ఏమి చేయలేక తీవ్ర మనస్థాపానికి గురైన అశోకు కొద్ది రోజులుగా తనకు జీవితం మీద విరక్తి కలుగుతుందని బతకాలని లేదని ఇంట్లో వాళ్లతో చెప్పేవాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం పొలం వద్దకు వరి కోయడానికి వెళ్తానని చెప్పి అక్కడే చెట్టుకు ఉరేసుకుని చనిపోయాడు. అశోక్ ఉరి వేసుకోవడానికి గమనించిన స్థానికులు అతని కొడుకు రంజిత్ కు సమాచారం అందివ్వగా అతను కుటుంబ సభ్యులతో అక్కడి చేరుకునే లోపే అశోక్ చనిపోయాడు. అశోకు కొడుకు రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైతన్నకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధుకు నేటికి ఐదేండ్లు నిండిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నమన్నాని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి గోస తీర్చేందుకు ఎకరాకు రూ.ఐదు వేలు, ఏడాదికి రెండు సార్లు రైతు ఖాతాల్లో వేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేస్తామని మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న మహనీయులు కేసీఆర్ అన్నారు. రైతుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, డైరెక్టర్ ప్రవీణ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, సోషల్ మిడియ కన్వీనర్ శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పట్టింపేది

- సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు డుమ్మా
- అధికారులు హాజరు ప్రజాప్రతినిధులు గైర్హాజరు
- కోరం లేనందున సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసిన ఎంపీపీ



నవతెలంగాణ-మద్దూరు

ఇటీవల కురిసిన వడగడ్ల వర్షాలతో రైతులు పుట్టాడు దుఃఖంలో ఉన్నారు ప్రజా సమస్యలు మండల సర్వసభ్య సమావేశంలో చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి రాకపోవడం శోచనీయం. గ్రామాలలో వడగండ్ల వర్షాలతో రైతుల పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న వారి సమస్యలను గ్రామంలోని సమస్యలను సర్వసభ్య సమావేశానికి హాజరైన అధికారులను సమస్యలపై నిలదీసే ప్రజాప్రతినిధులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి , ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, బోప్ప కనకమ్మలు మాత్రమే హాజరు కావడంతో కోరం లేనందున ఎంపీపీ సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. రైతుల ప్రజల సమస్యలను సర్వసభ్య సమావేశంలో చెప్పే ప్రజాప్రతినిధులు సమావేశాలకు హాజరు కాకపోవడం శోచనీయం. అధికారులు హాజరు, ప్రజాప్రతినిధులు గైర్హాజరు సర్వసభ్య సమావేశం నిర్వహించే హాల్లో దర్శనం ఇవ్వడం గమనార్హం

ప్రభుత్వ భూములు కాపాడాలి

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

పోతారంఎస్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూములు కాపాడాలని గ్రామానికి చెందిన బొమ్మగాని రాజ్ కుమార్, వార్డు సభ్యులు చెంచల ఎల్లయ్య గురువారం తహసీల్దార్ ఉన్నిసా బేగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని కుంటలు, నక్ష బాటలు, అసైన్డ్ భూములు ఆక్రమించి రియల్ ఎస్టేట్ లో అమ్ముతున్నారని తెలిపారు. మరికొంత మంది కబ్జా చేసి అక్రమ పట్టాలు చేసుకుంటునే లేఅవుట్లు పెడుతున్నారని అన్నారు. సర్వే నంబర్ 29, 59, 98, 113 ,144 ,155, 208, 277, 328, 338 లోని ప్రభుత్వ భూములను అక్రమ కబ్జా నుండి ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలని తహసిల్దార్ ను కోరినట్లు తెలిపారు. గతంలో ఎస్సీ బీసీలకు భూదానలో ఇచ్చిన భూములను తిరిగి స్వాధీనం చేసుకునీ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములు కాపాడుతూ అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహా చండీ హోమం



నవతెలంగాణ-దుబ్బాక

హనుమాన్ కృపతో దుబ్బాక నియోజకవర్గం సుభిక్షంగా ఉంటుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బి ఆర్ ఎస్ స ర్కారు కొండగట్టు అంజన్న ఆలయాన్ని రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తుందని తెలిపారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని మెదక్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మహా చండీ హోమం నిర్వహించారు. అనంతరం సుమారు 650 మంది హనుమాన్ మాల ధారణ స్వాములకు భిక్ష ప్రసాదం, పండ్లు, తాంబూలం వంపిణీ చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,జడ్పీటిసి కడ్తాల రవీందర్ రెడ్డి,ఎంపిటిసి మాధవి రెడ్డి, కౌన్సిలర్లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్, ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, కూరపాటి బంగారయ్య, బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ,రొట్టె రాజమౌళి, హార్డ్ వర్కర్ పండు, పలువురు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

- సర్పంచుల ధర్నాను జయప్రదం చేయండి
- సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత యాదగిరి



నవతెలంగాణ సిద్దిపేట అర్బన్

గత ఎనిమిది నెలలుగా పెండింగ్ లో ఉన్న స్టేట్ సెంట్రల్ ఫైనాన్స్ నిధులను విడుదల చేసి సర్పంచుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా జయప్రదం చేయాలని సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత యాదగిరి అన్నారు. గురువారం సిద్దిపేటలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులతో సతమవుతమవుతున్నారని అన్నారు. అకౌంట్ ఫ్రీజింగ్ ఉండడంతో కూడా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. బిల్లులు సమయానికి రాకపోవడంతో అకౌంట్ ఫ్రీజింగ్ ఉండడంతో గ్రామాల్లో కిందిస్థాయి సిబ్బందికి జీతాలు చెల్లించాలని పరిస్థితి నెలకొందని అన్నారు. సమస్యల పరిష్కారానికి సర్పంచుల ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో అందరూ సర్పంచులు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

దళితుల సంక్షేమానికి కేసీఆర్ సర్కార్ కృషి



నవతెలంగాణ-దుబ్బాక

దళితుల అభ్యున్నతి, వారి సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ సర్కార్ కృషి చేస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన బిట్ల జానయ్యకు రాష్ట్ర ప్రభుత్వం "దళిత రత్న అవార్డు" ప్రకటించిందన్నారు.గురువారం దుబ్బాకలోని ఎంపీ క్యాంపు కార్యాలయం వద్ద బిట్ల జానయ్యకు "దళిత రత్న అవార్డు"ను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు.మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,జెడ్పీటిసి రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్,ఎంపిటిసి మాధవి ఏఎంసి వైస్ చైర్మెన్ సిహెచ్. పద్మయ్య,బిఆర్ఎస్ నాయకులు కొత్త కిషన్ రెడ్డి,అధికం బాలకిషన్ గౌడ్,చింతల కృష్ణ,హార్డ్ వర్కర్ పండు పలువురున్నారు.

15నుంచి మండల స్థాయి సీఎం కప్ ఆటల పోటీలు

నవతెలంగాణ-తొగుట

మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ పోటీలు 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలం లోని ఆసక్తి గల యువకులు 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలలో గెలుపొందిన విజేతలను 22, 23, 24 తేదీలలో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనాలని తెలిపారు. క్రీడల నిర్వహణకు సంబంధించి మండల పరిషద్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తహసీల్దార్, యెస్ఐ, ఎంఈఓ, పిఈటి లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శుక్రవారం 11.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనాలని కోరారు.ఈ సమాచా రం ప్రజా ప్రతినిధులకు,అధికారులకు తెలియజే యాలని కోరారు.

దృష్టిలోప నివారణ కోసం కంటి వెలుగు



నవతెలంగాణ-రాయపోల్

రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యంగా ప్రజలం దరికీ చక్కనైన కంటిచూపుతో దృష్టిలోప నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ప్రారంభించారని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో రెండో విడత పల్లె వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యుల బృందం శ్రీనివాస్, పరమేష్, రాజు, ఏఎన్ఎం మంజుల, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిమ వొకేషనల్ విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని ప్రతిమ వొకేషనల్ జూనియర్ కళాశాల మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్ నర్సింగ్ విభాగంలో సిద్దిపేట పట్టణంలో మొదటి స్థానంలో వచ్చినందుకు స్టేట్ నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, కళాశాల ప్రిన్సిపల్ కోటగిరి ప్రభాకర్ విద్యార్థులను సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా పాల సాయిరాం మాట్లాడుతూ ఒకేషనల్ పూర్తిచేసిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, చదువు ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని, వృత్తివిద్యా కోర్సులు చేసిన వారు భవిష్యత్తులో త్వరగా స్థిరపడ్డారని అన్నారు. ప్రిన్సిపల్ కోటగిరి ప్రభాకర్ మాట్లాడుతూ మా కళాశాల నర్సింగ్ విభాగంలో మొదటి స్థానం రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ లు అశోక్, వెంకటేష్, అధ్యాపకులు సుదర్శన్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ ఆవరణలో మరుగుదొడ్ల, మూత్రశాలలు నిర్మించాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మూత్రశాల లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీఎమ్ఎస్ నాయకులు చంద్రమౌళి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నిర్మాణం పనులు త్వరలో పూర్తి చేయాలని అన్నారు. గత గత కొన్ని సంవత్సరాల నుండి బస్టాండ్ నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయకపోవడం పట్ల ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం ఏందని ప్రశ్నించారు. మండలంలోని చుట్టుపక్కల ఉన్న ప్రజలు ప్రతిరోజు మండల కేంద్రానికి వస్తూ ఉంటారు కానీ మరుగుదొడ్లు మూత్రశాలలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో మీరు దొడ్డి గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఫలితాలలో సత్తా చాటుతున్న మైనార్టీ బాలుర కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట

ఇంటర్, పదో తరగతి ఫలితాలలో సిద్దిపేట మైనారిటీ బాలుర కళాశాల విద్యార్థులు సత్తా చాటుతున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 గాను పి.శివ కుమార్ 982 మార్కులతో రాష్ట్ర స్థాయి మార్కులను, డి.అసిఫ్ 977, కె.శివాజీ 965, ఆర్. మదు సూదన్ 959,బి.రవి 948, ఇ. సోమేశ్వర్ 946, ముజమిల్ 932, అబ్దుల్ మాలిక్ 914 మార్కులు సాధించారు. బి.పి. సి విభాగంలో 1000 మార్కులు గాను అఖిలేష్ రెడ్డి 948,ఖాజా అవెజ్ అహ్మద్ 946, గఫూర్ 901మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగం లో యం డి. రిజ్వన్ 460/470, శివకుమార్ 440/470, శివ గణేష్ 439/470, అరవింద్ 438/470 సిద్రఫ్ 438/470 , బై పి సి విభాగం లో గౌస్ ఉద్దీన్ 418/440 మార్కులు సాధించారు. పదవ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కె. అక్షిత్ 10/10 జిటిపి సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-చిలిపిచేడ్
మండల పరిధిలోని చండూరు గ్రామంలో తన సొంత డబ్బులతో సంఘ సేవకులు చౌటకూరి గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి బ్రదర్స్ గురువారం నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. చండూరు గ్రామానికి చెందిన కిచ్చాన్నపల్లి పోచయ్య, కిష్టమ్మ దంపతుల కూతురు పూర్ణిమ వివాహానికి పుస్తెమట్టెలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డలకు తమ వంతు సహాయ సహకారాలను అందించడంతో తమకు ఆనందంగా ఉందన్నారు. మరెన్నో సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్‌కు పోచయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూర్ గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్, బాలు, రాములు, శేషాద్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధి అద్భుతం



నవ తెలంగాణ-గజ్వేల్
గజ్వేల్ అభివృద్ధి అద్భుతంగా ఉందని మహారాష్ట్ర రైతు బృందం కితాబునిచ్చింది. గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి పనులను మహారాష్ట్ర రైతు బృందం పరిశీలించి కితాబు ఇచ్చింది. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. దేశ రాజధాని ఢిల్లీ, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో లేని అభివృద్ధి గజ్వేల్‌లో కనిపిస్తుందన్నారు. గత 70 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న వారు తమ ప్రాంతంలో అభివృద్ధి చేయడం లేదని పేర్కొన్నారు.కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిపై వారు సంతృప్తి చెందారు.

ఆకతాయిలా పనా... రాజకీయ కోనమా



నవతెలంగాణ-తొగుట
మండలంలోని గ్రామాలలో మెయిన్ చౌరస్తాలలో కూర్చోవడానికి సిమెంట్ బెంచీలను దాతలు ఏర్పాటు చేశారు. వెంకట్రావు, వాగ్‌గడ్డ, మరికొన్ని గ్రా మాలలో వీటిని ధ్వంసం చేశారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలుగా ఉపయోగ పడే వీటిని ధ్వంసం చేయడం ఆకతాయిలా పనా లేక రాజకీయ కోనమా అంటూ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీటి వల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేవని అలాంటి వాటిని ఎందుకు ధ్వంసం చేస్తున్నారని మండి పడుతున్నారు. వాటిని ధ్వంసం చేసి గ్రామస్థులు ఇబ్బందులు కలిగించవద్దని కోరుతున్నారు.

ముగిసిన కంటి వెలుగు వైద్య శిబిరం



నవతెలంగాణ-నంగునూరు :
నంగునూరు గ్రామపంచాయతీలో కంటి వెలుగు ముగింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. సర్పంచ్ చౌడుచర్ల మమత జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బందికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్, పంచాయతి కార్యదర్శి చంద్రకళ, డాక్టర్ శివ కిషోర్ రెడ్డి, ఏఎన్ఎం రజిత, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్, సీఏలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజనులకు అండా సీపీఐ జెండా



నవతెలంగాణ -అక్కన్నపేట
తండా ప్రజల కష్టాలు తీరుస్తామని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. గురువారం అక్కన్నపేట మండలం చాపగాని తండా, కట్కూర్ గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి చాడ పర్యటించారు. ఈనెల 15వ తేదీన హుస్నాబాద్ లో జరగనున్న ప్రజా చైతన్య యాత్ర ముగింపు భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని గిరిజన మహిళ కూలీలు, హామాలి కార్మికులను కోరారు. ఈ సందర్భంగా చాడా మాట్లాడుతూ నిరుపేద గిరిజనులకు ఇండ్ల స్థలాలు ఇప్పించి, ఇండ్లు కట్టించడానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా ప్రాణ త్యాగాల కైనా సిద్ధమని పునరుద్ఘాటించారు. గిరిజన సమస్యల పరిష్కారం కోసం, తండావాసుల తాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. హమాలీల సమస్యలు తెలుసుకొని, తండాల్లో మొక్కజొన్న రైతుల దగ్గరికి వెళ్లి వారి బాధలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై అందరం కలిసికట్టుగా పోరాటం చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, నాయకులు జాగిరి సత్యనారాయణ, కొయ్యడ సృజన్ కుమార్, ఏడల వనేశ్, కొమ్ముల భాస్కర్, జేరిపోతుల జనార్ధన్, కొమ్ముల పరశురాములు, బిక్షపతి వీరన్న, నాయకులు ఉన్నారు.

రెండవ రోజు కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు

నవతెలంగాణ-మర్కుక్
మండల కేంద్రమైన మర్కుక్ గ్రామములో గత రెండు రోజులుగా శ్రీ సంకట విమోచన హనుమాన్ విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ ట్రస్టు అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం శాంతి మంత్ర పఠణము, మండప దేవత పూజ, హవనము,మహా స్నాపనము, ప్రసాది సంస్కారము, ప్రదోశ కాలపూజ, దాన్య-శయ్య-ఫల-పుష్పాదివాసము, హవనము మంగళమార, తీర్థప్రసాద వితరణ కావించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను పురోహితులు అప్పాల మాధవ శర్మ, బావానంద శర్మ,కార్తీక్ శర్మ బృందం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ చైర్మన్ సాయిని మహేష్, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపీటీసీ సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, రంగనాయక స్వామి ఆలయ చైర్మన్ టి.బిక్షపతి, అత్మకమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, కొండపోశమ్మ ఆలయ డైరెక్టర్ మాదవరెడ్డి, నాయకులు మొర్సు కర్ణాకర్ రెడ్డి,



జి.గోపాల్ రెడ్డి, టి.అజయ్ రెడ్డి, సుర్వీ బాలనర్సయ్య, శ్రీనివాస్ గుప్తా, సతీష్ గౌడ్, దామోదర్ రెడ్డి, లింగ భాస్కర్ ముదిరాజ్, హనుమాన్ భక్త బృందం, గ్రామస్థులు తదితరులున్నారు.

నాల్గవ రోజుకు చేరిన వివోఏల సమ్మె

నవ తెలంగాణ-గజ్వేల్
ఐకెపి వివోఏల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ భవన్ నుంచి సంగాపూర్ కమాన్ మీదుగా ఐటీసీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం ఆర్డిఓ ఎఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఐకెపి విఓఎల సంఘం నాయకులు నికిత కనకయ్య ఎల్ల స్వామిలు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు లోన్ల సౌకర్యం కల్పించి బ్యాంకు లింకేజీలు చేయడం వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా లోన్ ఇప్పించి డ్వాక్రా మహిళల కుటుంబాల అభివృద్ధికి దోహద పడటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సమావేశాలకు డ్వాక్రా మహిళలు తీసుకెళ్లడం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం



జరుగుతుందన్నారు. ప్రతి సమావేశంలో తమల్ని భాగస్వామ్యం చేసి రాష్ట్ర అభివృద్ధి తోడ్పడుతుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక పథకాల కారణమైన మమ్మల్ని కనీసం పట్టించుకోవడంలేదన్నారు. ఎన్ని చేసినా తమకు కనీస వేతనాలు అమలు జరపకపోవడం విచారకరమన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లతా, రాజు, బిక్షపతి , అండాలు, జ్యోతి, సంతోష్, శ్రీనివాస్, నర్సింలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు పరామర్శ

నవతెలంగాణ -అక్కన్నపేట : అక్కనపేట మండల కేంద్రంలోని మల్ చెరువు తండా గ్రామ సర్పంచ్ భూక్యా మల్లేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న అక్కన్నపేట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెసరి సాంబరాజు గురువారం ఆయనను పరామర్శించారు. ఎలాంటి నిరాశ చెందవద్దని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈయనతో పాటు మల్లంపల్లి సర్పంచ్ మార్క తిరుపతి ఉన్నారు.



గుంతలు పడి ప్రమాదకరంగా మారిన తొగుట-గజ్వేల్ రోడ్

నవతెలంగాణ-తొగుట
గజ్వేల్, తొగుట మీదుగా సిద్దిపేట వెళ్లే రోడ్‌పై మూడు ప్రదేశాలలో ప్రమాదకరంగా ఉన్నాయి. కోల్గురు గ్రామానికి 500 మీటర్ల దూరంలో రెండు ప్రదేశాలలో ఇలా గుంతలమయంగా మారింది. గత 3,4 సంవత్సరాల క్రితం రోడ్‌ను పూర్తిగా రిపేర్ చేశారు. కానీ కల్వర్టులు కొత్తగా నిర్మించలేదు. పాత వాటినే రెండు వైపుల రోడ్ నిర్మాణం చేశారు. అదే ప్రదేశంలో రెండు గుంతలుగా మారాయి. పిడిచేడ్ గ్రామనికి కిలోమీటర్ దూరంలో రోడ్డు గుంతగా మారింది. ఇక్కడ ఎలాంటి కల్వర్టు లేదు కానీ రోడ్డుపై గుంత ఏర్పడడంతో ఇక్కడ కూడా ప్రమాదాల బారిన పడినట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. రాత్రి వేలల్లో ప్రయాణం చేసే ప్రయాణికులు ప్రమాదాల బారిన



పడినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. బైక్‌పై వెళ్లే వారి బైక్ గుంతలో పడితే ప్రాణాపాయం ఉందని సూచిస్తున్నారు. ఇంతకు ముందు రిపేర్ చేసినా మళ్ళీ యధావిధిగా



గుంతలు ఏర్పడ్డాయి. కావున ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే గుంతలను శాశ్వతంగా పూడ్చి వేయాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి : వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని వివోఎల జిల్లా నాయకురాలు యమున అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ప్రమాదవశాత్తు ఎవరైనా మరణించిన వివోఏలకు రూ.20 లక్షల ఇన్సూరెన్సును ప్రభుత్వమే అందించాలన్నారు. గ్రేడింగ్‌కు సంబంధం లేకుండా వివోఎల ఖాతాలో నేరుగా ప్రతినెల వేతనాన్ని అందించాలన్నారు. అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. గ్రేడింగ్‌కు సంబంధం లేకుండా ప్రతినెల వేతనాన్ని అందించేలా ప్రభుత్వ కృషి చేయాలని తెలిపారు. వివోఏలు స్వప్న, లావణ్య, శ్యామల, వినోద, శోభ, భూపాల్ , సత్తిరెడ్డి, లక్ష్మి వెంకటలక్ష్మి, కవిత, మంగమ్మ పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూమిని కాపాడాలని ఫిర్యాదు



నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని కడవేరుగు గ్రామంలో 11వ శతాబ్దానికి సంబంధించిన పురాతన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి, శ్రీ శంభూశ్వర స్వామి దేవాలయాలకు సంబంధించిన అన్యాక్రాంతం అయిన 42 ఎకరాల భూమిని కాపాడాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషను లో గ్రామస్తులు ఎస్సైకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ భూమి అన్యాక్రాంతం అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదని, దేవాలయాలకు వెళ్లే దారి కూడా లేకుండా పూర్తిగా కబ్జా చేసి ట్రాక్టర్లతో దుక్కి దున్నారన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో గ్రామ ప్రజలు కోడూరు సాంబయ్య, నర్సింహులు, అశోక్, స్వామి, సత్యనారాయణ, బాల్ రెడ్డి, సాయి శంకర్, విహెచ్‌పి నాయకులు తడక లక్ష్మన్, బద్దిపడిగ నరసింహారెడ్డి, అయిత సంపత్, నర్ర మహేందర్ రెడ్డి, కాశెట్టి పాండు, ఉదయ్ రెడ్డి ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-చేర్యాల : మండల పరిధిలోని కాశ గుడిసెలు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సర్పంచ్ షేక్ ఫకీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. పిఎసిఎస్ సీఈవో రాములు, ఉప సర్పంచ్ చాంద్ బి, వార్డు సభ్యులు అక్బర్, నజీరా, ఆదంబి, కో ఆప్షన్ సభ్యులు సుభాన్, రైతులు భూమని బాలరాజ్, కంతుల నరసయ్య, బోడ పట్ల రాజు, బోయిని రాజు, హమాలీలు కార్మికులు పాల్గొన్నారు.

ఎదురెదురుగా డీసీఎం- బైకు ఢీ యువకుడికి గాయాలు





నవతెలంగాణ- దుబ్బాక : ఎదురెదురుగా వస్తున్న డీసీఎం బైకు ఢీకొని యువకుడికి గాయాలైన ఘటన దుబ్బాక పురపాలిక కేంద్రంలో గురువారం జరిగింది.108 అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్ప, కనకరాజు,దుబ్బాక పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామానికి చెందిన రాగుల స్వామి (28) దుబ్బాక నుంచి ద్విచక్ర వాహనంపై హబ్సిపూర్ వైపు వెళ్తున్నాడు. సిద్దిపేట నుంచి దుబ్బాకకు వస్తున్న డీసీఎం రామసముద్రం చెరువు కట్టకింద ఉన్న ఓ బార్ సమీపంలో స్వామి నడుపుతున్న బైకు, డీసీఎం ఎదురెదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనం ధ్వంసమైంది. స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం స్వామిని అంబులెన్స్‌లో దుబ్బాక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అటునుంచి సిద్దిపేట జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కాగా ప్రమాద ఘటనపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు కాలేదని దుబ్బాక పోలీసులు తెలిపారు.

నేటి నుండి కంటి వెలుగును విజయవంతం చేయండి



నవతెలంగాణ -గజ్వేల్

నేటి నుండి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వార్డు కౌన్సిలర్ తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ వార్డులో ప్రజ్ఞాపూర్‌లోని బెంగళూరు కాలనీ మహిళా భవన్ లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని కంటి సమస్యలున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఉచితంగా కంటి వెలుగులు నింపడానికి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించిన వారు చెప్పారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-తొగుట

రైతులు ప్రభుత్వం ఏర్పా టు చేసిన కొనుగోలు కేంద్రా లలో ధాన్యం అమ్ముకోవలని సర్పంచ్, సర్పం చ్ ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఎల్లా రెడ్డి పేట గ్రామంలో ఎంపీటీసీ వేల్పుల స్వామితో కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ధాన్యం కొను గోలు కేంద్రం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. రైతు లు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ అవకా శాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దేవునూరి పోచయ్య, మార్కెట్ డైరెక్టర్, రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి



నవతెలంగాణ-నంగునూరు

యువకులు, మహిళలు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంచుకుంటే ఉపాధి అవకాశాలు లబిస్తాయని కేఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు తెలిపారు. కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నంగునూరులో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం వంశీధర్ రావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయం చేయాలనే సంకల్పంతో శిక్షణ శిభిరాలను నెలకొల్పడంతో పాటు 13 అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రోజు 60 మందికి శిక్షణ ఇవ్వడంతో పాటు నిరంతరాయంగా కేంద్రాన్ని నిర్వహిస్తామని చెప్పారు. త్వరలోనే ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలకు అండగా నిలుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ గౌడ్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు దేశానికి ఆదర్శం

– రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్



నవ తెలంగాణ – సిద్దిపేట

రైతు బంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతు బంధు పథకానికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రైతు బంధు పథకాన్ని తీసుకువచ్చి రైతన్నలకు అండగా నిలిచారని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా రైతు బంధు వంటి పథకాలు లేవని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎంత భారం పడ్డా ప్రతి గ్రామంలో కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి, మద్దతు ధరకు రైతుల నుండి పంట కొనుగోలు చేస్తున్నారన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్సీ

నవ తెలంగాణ కొండపాక

మండలం పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి అంకిరెడ్డిపల్లి గ్రామాలలో కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి స్థానిక ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య వైస్ ఎంపీపీ దేవి రవీందర్ లతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందత్వ నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిసుక అమరేందర్ సర్పంచ్ లు మల్లమారి రవీందర్.బడకో లావణ్య నరసింహులు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్.మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బాలబ్రహ్మం పాక్స్ డైరెక్టర్ నలమాస్ వెంకటేశం ఆత్మ కమిటీ డైరెక్టర్ సున్నం భాస్కర్ అంకిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ జాలిగామ నర్సింగరావు భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు రాశుల నరేందర్. నాయకులు కాశిరెడ్డి భూపాల్ రెడ్డి తేలు యాదగిరి వంగ శ్రీనివాస్. మాజీ సర్పంచ్ తాళ్లపల్లి



లింగం గౌడ్ సన్వాల ఆనందం ఆకుల ప్రదీప్ లక్ష్మారెడ్డి యాదగిరి . కనక సేన కంటి వెలుగు వైద్య బృందంతో పాటు ఏఎన్ఎంలు యాదమ్మ బాలలక్ష్మి కనకమ్మ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో నిలిచిపోయిన బస్సులు

రీజనల్ మేనేజర్ వాక్యాలకు నిరసన

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో పరిధిలో ఎక్కడికక్కడ బస్సులు నిలిచిపోయాయి. రోజుకు ఎక్కువ కిలోమీటర్లు బస్సులను నడిపించాలని, స్టేజిలేని చోట కూడా బస్సులు నిల్పాలని రీజనల్ మేనేజర్ సుదర్శన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోలో పనిచేస్తున్న ప్రైవేట్ బస్సుల డ్రైవర్లు ఆందోళనకు దిగారు. దీంతో 50 బస్సుల వరకు ఎక్కడికి అక్కడ నిలిచిపోయాయి. రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఆర్ఎం వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ సురేఖ ద్వారా విజ్ఞప్తి చేసినా ఫలితం దక్కలేదు. దీంతో ఆర్టీసీ డ్రైవర్లు కార్మికులు ఆందోళనకు దిగారు. వందల కిలోమీటర్లు బస్సులను నడిపించాలని డిమాండ్ చేయడం తగదని డ్రైవర్లు తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ కూడా కార్మికులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టీసీ రక్షించాలంటే అందరూ సహకరించాలని



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు.

మెరీడియన్ విద్యార్థుల ప్రభంజనం

నవ తెలంగాణ – సిద్దిపేట

పదో తరగతి ఫలితాలలో మెరీడియన్ పాఠశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల మెరీడియన్ పాఠశాల. మొత్తం120 మంది విద్యార్థులలో 24 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి జిల్లాలోనే విజయ కేతనం ఎగురవేశారు. తక్కువ మంది విద్యార్థులతో ఎక్కువ 10 జీపీఏలు సాధించిన ఏకైక పాఠశాల మెరీడియన్ పాఠశాల. ప్రతి 5 గురు విద్యార్థులలో ఒక్కరికి 10 జీపీఏ, 9.8 జిపిఏ 19 మంది విద్యార్థులు, 9.7 జిపిఏ 17 మంది విద్యార్థులు, 9.5 జిపిఏ విద్యార్థులు, ఇలా 98 మందికి పైగా విద్యార్థులు 9.0 జిపిఏ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెరీడియన్స్ ని పాఠశాల యాజమాన్యం సన్మానించి, అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్స్



రాజేందర్ రెడ్డి ,సౌజన్యలు మాట్లాడుతూ నిరంతర శ్రమ, సరైన ప్రణాళికలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరిపించడం వల్లనే జిల్లాలో నెంబర్ వన్ పాఠశాల గా నిలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు దేవేందర్ రెడ్డి, రాజా వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండల్ అక్కరం గ్రామానికి చెందిన సాయిలు ముదిరాజ్ రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఇంటికి వెళ్లి అతనికి పరామర్శించి పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాటి జస్వంత్ రెడ్డి పదివేల ఆర్థిక సాయం అందించారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొండపాక్ విజయ్. సీనియర్ నాయకులు బురుగు పల్లి కృష్ణ రెడ్డి .మొహ్మద్ అజ్గర్.సమీర్ .తళ్ల నవీన్ గౌడ్.అక్కరం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్ జర్నల్ సెక్రటరీ మంద ప్రశాంత్ యూత్ అధ్యక్షుడు బత్తిని బాను బోనాగిరి నర్సింహులు. దయాకర్. వంశీ యాదగిరి.మల్లేష్ .శ్రీకాంత్. శేఖర్ .సత్యయ్య. శ్రీను.నర్సింహులు పాల్గొన్నారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవ తెలంగాణ – సిద్దిపేట

కొర్తివాడ బుచ్చి రాములు పుట్టినరోజు సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం చేసినట్లు వాసవీక్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో అరవపల్లి హరికిరణ్, కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, చింత సరోజ, చకిలం వినోద, అయిత మంజుల,శివకృష్ణ పాల్గొన్నారు.

సహస్ర విజేతలకు నగదు బహుమతి



నవ తెలంగాణ – సిద్దిపేట

2022-23 10 పదో తరగతి ఫలితాల్లో స్థానిక ఆదర్శనగర్ లోని సహస్ర హైస్కూల్లో ముగ్గురు విద్యార్థులకు 10 జీపీఏ పాయింట్లు వచ్చాయని, వారికి ప్రోత్సాహంగా రూ.పది వేల నగదు అందించినట్లు పాఠశాల చైర్మన్ దరిపల్లి చంద్రంతెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5 గురికి 9.8, ఇద్దరికీ 9.7, 5 గురికి 9.5, ఒకరికి 9.2, ఇద్దరికీ 9, ఒక్కరికి 8.3 జిపిఏ పాయింట్లు వచ్చినట్లు తెలిపారు. పది జీపీఏ సాధించిన ఆశిష్ రెడ్డి, నాగప్రణవి రెడ్డి, ఆశ్రితలకు ప్రోత్సాహకంగా రూ.10 వేల నగదు బహుమతి అందించామన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రావణ్ కుమార్, డైరెక్టర్ హారిక, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాయపోల్ నూతన తహసీల్దార్‌గా ఉమారాణి



నవ తెలంగాణ రాయపోల్

రాయపోల్ మండలం తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన సహదేవ్ బదిలీపై సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. నారాయణరావుపేట తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఉమారాణి రాయపోల్‌కు బదిలీపై వచ్చారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్లప్పుడూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారం చేసి రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానన్నారు. అలాగే ఇప్పటి వరకు పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పై అధికారుల సహకారం తోటి పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తామన్నారు. ఎలాంటి సమస్యలు పెండింగ్ లేకుండా భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, రైతులకు పట్టా పాసు పుస్తకాలు, రైతుబంధు చెక్కులు ఇలాంటి పనులన్నీ వెంట వెంటనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. రైతులకు ప్రజలకు జవాబుదారీ తనంగా ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పనులు చేయాలని సూచించారు.